www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 31 సోమవారం, జూన్ 15, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## శుభకార్యానికి వెళ్లొస్తూ..
# మృత్యు ఒడిలోకి...

**కృష్ణా నదిలో పడవ బోల్తా : నలుగురు దుర్మరణం ఆరుగుర్ని రక్షించిన గ్రామస్తులు**



**హైదరాబాద్, జూన్ 14:** ఎపిలోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆదివారం జిల్లాలోని కోనూరు గ్రామ సమీపంలో కృష్ణా నదిలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు నదిలో గల్లంతవగా, స్థానికులు,

మిగతా2లో...

## వర్షం వస్తే రోడ్లపై
# ఉండాల్సిందే...
## - అవసరమైతే నేనూ వస్తా...

- ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్
- జూన్ 1న చెప్పినా... నిర్లక్ష్యంగా వ్యవహరించారు
- మరోసారి అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు
- ఇప్పటికైనా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధం కావాలి
- విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలని ఆదేశం



**హైదరాబాద్, జూన్ 14:** 'వర్షాకాలం నేపథ్యంలో ఈనెల 1న నేను సమీక్ష నిర్వహించా. అనేక సూచనలు చేశా. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దాంతో ఈనెల 9న వర్షం వచ్చిన సమయంలో మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వ యం లోపించింది. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వర్షాలు వచ్చినప్పుడు అధికారులు, పోలీసులు అందరూ రోడ్లపైనే ఉండాలని ఆదేశించారు. అవసరమైతే తానూ వస్తానని తెలిపారు.

వర్షాలు పడినప్పుడు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతా2లో...

## నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద
# పుట్టలేదు : కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 14:** మెట్రో రైల్ కి కేంద్రం నిధులు ఇస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మెట్రోకి నిధులు ఇవ్వకపోతే మేము రాజీనామా చేస్తామని, హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నన్ను తరిమికొడతానని సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, నేను బిఆర్ఎస్ కార్యకర్తని కాదని.. బిజెపి కార్యకర్తనని తెలియజేశారు. నన్ను అడ్డుకునే

మిగతా2లో...

## సింగరేణిపై డేగ కన్ను వేస్తే
# ఊరుకోం..

- కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం రాజకీయ స్వార్థం కోసం ప్రతిష్టను దెబ్బతీయొద్దు
- దోపిడీదారులకు సింగరేణిలో ఎలాంటి స్థానం లేదు : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**నస్పూర్, జూన్ 14:** సింగరేణి కార్మికుల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, సింగరేణి

మిగతా2లో...

## రెండున్నరేండ్ల రేవంత్ రెడ్డి పాలన
# అట్టర్ ఫ్లాప్

- అక్రమాలను అధిష్టానానికి చెప్పినందుకే మీనాక్షిపై కేసు
- త్వరలో ఖైరతాబాద్ అసెంబ్లీకి ఉప ఎన్నిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 14:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్ ఫ్లాపని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చేస్తున్న అవినీతి, అక్రమా లను పార్టీ అధిష్టానానికి చెప్పినందుకే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి

మిగతా2లో...



## తెలంగాణలో రాబోవు
# 3,4 రోజులు వర్షాలు..

**హైదరాబాద్, జూన్ 14:**రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే... కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం 3040 కి.మీ ఈదురుగాలులు వీచే ఛాన్స్.. 18, 19.20 మిగతా2లో...

## హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం
# 'మూసీ'

**నగర ఆత్మ 'సాలార్ జంగ్ మ్యూజియం': 75వ వార్షికోత్సవంలో భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జూన్ 14:** ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ ఆత్మకు ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతోపాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్-3) 137వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సాలార్ జంగ్-3 అని గుర్తు చేశారు. 'సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల కళాఖండాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయి. విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకత. ఇది లౌకికత్వానికి సజీవ సాక్ష్యం. ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని మిగతా2లో...

## రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి



2లో

# సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

**విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్**



**హైదరాబాద్, జూన్ 14:** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇందులో యూనిఫాంతో పాటు తెల్లని బూట్లు, తెల్లని సాక్సులు ఉంటాయి. గతంలో బిసి గురుకులాల్లోని విద్యార్థులకు మాత్రమే బూట్లు ఇచ్చేవారు. ఈ దఫా అన్ని రకాల యాజమాన్యాల్లోని విద్యార్థులకు బూట్లను రాష్ట్ర ప్రభుత్వం

మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాల సన్నద్ధతపై ఆదివారం హైదరాబాద్ లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కోర్ అర్బన్ రీజియన్‌లో వర్షం కారణంగా ఈనెల 9న ఏర్పడిన పరిస్థితులపై ఆరా తీశారు. సైబరాబాద్ తోపాటు అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్ కావడంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. ఆ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడిన సమయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు సివిల్ పోలీసులు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ రోడ్లపైకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. అవసరమైతే తానూ రోడ్డుపైకి వస్తానని చెప్పారు. వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీకి సూచించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు.వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని సూచించారు. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం సమయంలో విద్యుత్ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు సూచించారు. **విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలి** వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలన్నారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. యూరియా స్టాక్ , పంపిణీ కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన ఎనిమిది రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. **తాగునీరు కలుషితం కాకుండా చూడాలి** వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.

గతంలో తాగునీటి కాలుషితం కారణంగా జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులను ఆదేశించారు.

# సింగరేణిపై డేగ కన్ను వేస్తే ఊరుకోం..

(మొదటి పేజీ తరువాయి)

సీ అండ్ ఎండీ బుద్ధ ప్రకాష్‌తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపెన్ హౌస్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. మైన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు అక్కడ అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు రవాణాకు సంబంధిం చిన లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ .. కార్మికుల శ్రమను అవమానిస్తే సహించేది లేదన్నారు.సింగరేణి సంస్థపై జరుగుతున్న ప్రచారంలో ఏది నిజం, ఏది అబద్ధమనే వాస్తవాలను ప్రజలముందుకు తీసుకురావాలనే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాల కోసమే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రభుత్వం చెప్పేది కేవలం నిజాలు మాత్రమేనని, ఆ నిజాన్ని ప్రజల ముందుంచడమే తమ బాధ్యతని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి లో కార్మికుల చెమట, కఠోర శ్రమ దాగి ఉన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేసేలా ఎవరు వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని అన్నారు. సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల ఆస్తి అని అన్నారు. ఇక్కడి వనరులు, ఈ వ్యవస్థ, ఈ శక్తి అంతా ప్రజల నుంచి వచ్చిందేనని తెలిపారు. భవిష్యత్తులోనూ సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.శ్రీరాంపూర్ ఓసీ మైన్ నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మరో 28 సంవత్సరాలపాటు ఇక్కడ బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రతి ప్రక్రియ అత్యంత ఆధునికంగా, కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా సాగుతోందని అన్నారు. కార్మికుల ఆరోగ్యం, పిల్లల చదువు, వారి భవిష్యత్తుపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే స్థానికంగా ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణప్రాంతాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందన్న నివేదికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందించేం దుకు వీలుగా పూర్తి ఆధునిక పరికరాలతో కూడిన 'క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులను' మంజూరు చేస్తున్నా మన్నారు. ఈ బస్సులు ఊరూరా తిరిగి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరితగతిన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. కార్మికుల పిల్లల ఉన్నత ఆశయాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో మేళవించి సింగరేణిని ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

# రెండున్నరేండ్ల రేవంత్ రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నటరాజన్‌పై కేసు పెట్టించారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఉన్న అతి కొద్ది మంది నిజాయితీ పరుల్లో ఆమె ఒకరని తెలిపారు. అలాంటి వ్యక్తిపై కుట్ర చేశారని పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలకు రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నానని ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రమేనని ఎద్దేవా చేశారు. ప్రజలకు అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాగ్రెస్ ప్రభుత్వం అందరినీ మోసం చేస్తోందని విమర్శించారు. ఐదేండ్లలో సగం కాలం ముగిసినా ఒక్క హామీ అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఎక్కడిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని ఇచ్చిన హామీ ఎక్కడ నెరవేరిందో నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని కేటీఆర్ సవాల్ విసిరారు. ఇచ్చిన హామీల లెక్క ప్రకారం ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 1.25 లక్షలు బాకీ ఉందని గుర్తు చేశారు. ఖైరతాబాద్‌లో రెండుసార్లు గులాబీ జెండా ఎగురవేశామనీ, మూడోసారి కూడా సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలను మోసం చేసి రేవంత్ పక్కన కూర్చున్న దానం నాగేందర్ వల్ల త్వరలో ఉప ఎన్నిక రావడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి ఓటు విలువైనదనీ, జూబ్లీహిల్స్‌లో లాగా దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని హెచ్చరించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి ఓటును జాగ్రత్తగా గమనించాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 31 వరకు జరిగే సర్ ప్రక్రియలో ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ బాధ్యతగా పనిచేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జనగణన, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. **మహబూబ్ నగర్ ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొడతారు** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరుగుతోందని కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా పూర్తయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టి, కమిషన్ల, కాంట్రాక్టుల కోసం లక్షల ఎకరాల పంటకు నీరివ్వకుండా ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ ఏర్పాటుకు ముందు వలసల జిల్లాగా ఉండేదనీ, అలాంటి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. ప్రజల్లో ఉన్న సానుకూలతను పార్టీకి అనుకూలంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాలని నేతలను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆసక్తికర దృశ్యం కనిపించింది. లండన్ తోపాట పలు ఉన్నత విద్యాసంస్థల్లో చేరనున్న నలుగురు యువతులు రాజకీయాలపై ఆసక్తితో కేటీఆర్‌ను కలిశారు. రాజకీయనేతలుగా ఎదగాలని తాము నిర్ణయించుకున్నామనీ, కలసి పనిచేస్తామని వారు తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నదే తన అభిమతమనీ, వారి ప్రయాణంలో అండగా ఉంటామని ఈ సందర్భంగా కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందన్నారు. బిర్యానీతోపాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నామని తెలిపారు. చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామన్నారు.మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలని చెప్పా రు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి'అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని సూచించారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు, ఈ 75 ఏండ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల డాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు.ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు.

# శుభకార్యానికి వెళ్లొస్తూ.. మృత్యు ఒడిలోకి...

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు జరిపిన గాలింపు చర్యల్లో నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతి చెందిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. మృతులను గంధం సంధ్య (9), గంధం సైనీ (10), బత్తుల కార్తీక్ (12), కొనత చైతన్య (28)గా అధికారులు గుర్తించారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పది మంది బంధువులు కోనూరులో జరిగే ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు పడవపై కృష్ణానది దాటి వెళ్లారు. వేడుక ముగిసిన తరువాత అదే పడవపై తిరుగు ప్రయాణమయ్యా రు. నది మధ్యలోకి రాగానే ఒక్కసారిగా పడవ నియంత్రణ కోల్పోయి నీటిలో బోల్తా పడింది. అందులో ఉన్న వారంతా నీట మునిగిపో యారు. ఇది గమనించిన స్థానిక మత్స్యకారులు, గ్రామస్థులు వెంటనే నదిలోకి దూకి ఆరుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నలుగురి మృతదేహాలు వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు కళ్లముందే నదిలో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో వారి బాధ వర్ణణాతీతం.

# నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదు : కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దమ్ము కాంగ్రెస్ కు ఉందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదని, రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టారని అన్నారు. బిజెపి 2028లో ఆట ముగిస్తుందని, కాంగ్రెస్, బిజెపి ఒక్కటేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో రాబోవు 3,4 రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

తేదీలలో భారీ వర్షాలు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల నెమ్మదిగా కదులుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాగల 3,4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుం చి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం విడుదల చేసిన నివేదిక ప్రకారం నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి ప్రస్తుతం హర్నై, సోలాపూర్ మీదుగా తెలంగాణలోని హైదరా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, అటుపై కళింగపట్నం, పారాదీప్, ముజఫర్‌పూర్ మీదుగా కొనసాగుతోంది. రాబోయే 4 నుంచి 5 రోజులలో తెలం గాణలోని మిగిలిన ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత ముం దుకు సాగడానికి పరి స్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈనెల 18, 19,20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మరో 3 రోజులపాటు మార్పు ఉండదని పేర్కొంది. సోమవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని 30-40 కి.మీ. వేగంతో ఈదు రుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. బలహీ నపడిన ఆవర్తనం ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా దక్షిణ తమిళనాడు వరకు, సముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు మధ్య ఒక ద్రోణి విస్త రించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోకి తగినంత తేమ గాలులు వీస్తున్నాయి. మరోవైపు, దక్షిణ తెలంగాణ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టా నికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం క్రమంగా బలహీనపడినట్లు వాతావరణ కేంద్రం విశ్లేషిం చింది. ఈ వాతావరణ మా ర్పుల నేపథ్యం లో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఉష్ణోగ్రతల విషయానికి వస్తే రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలలో రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పులు ఏమీ ఉండవని, ఎండల తీవ్రత తగ్గి సాధారణ ఉష్ణోగ్రతలు నమోద వుతా యని పేర్కొన్నారు. గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వర్ష సూచనతో పాటు వాతావరణ కేంద్రం రాష్ట్ర ప్రజలకు పలు హెచ్చరి కలు జారీ చేసింది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్య ంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, ప్రయాణికులు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఆశ్రయం పొందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి

**హైదరాబాద్, జూన్ 14:** రెండు చేతులు కలిస్తే చప్పట్లు కేంద్రం, రాష్ట్రాలు కలిస్తే అభివృద్ధి అని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. గత ప్రభుత్వ మూర్ఖత్వంతో తెలంగాణ నష్టపోయిందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బండిసంజయ్ పర్యటించారు. ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయని, రోడ్ కోసమే రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు. గ్రామాలను మండలాలు, నియోజక వర్గాలకు కనెక్ట్ చేసేలా రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఏడేళ్లలో రూ. 22 వేల కోట్ల నిధులు తెచ్చామని, స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ సెగ్మెంట్ ను అభివృద్ధి చేస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తోంది. అలాగే బిసి,ఎస్సి, ఎస్టిమైనారిటీ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, పట్టణ గురుకుల పాఠశాలల విద్యార్థులకు బెల్టు, ఐడీ కార్డు, టై, స్కూల్ బ్యాగు, బూట్లు (నలుపు, తెలుపు -సాక్సులతో), బెడ్డింగ్ సామగ్రి, ప్లేటు, గ్లాసు, కటోరా, ట్రంక్ బాక్సు, పీటీ డ్రెస్, నైట్ డ్రెస్, ట్రాక్ సూట్‌తో కూడిన సంపూర్ణమైన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది. మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థులకు తొలిసారిగా ట్రాక్ సూట్, నైట్ డ్రెస్‌లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్నది. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు తొలిసారిగా నల్లటి బూట్లు, బెల్టును రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది.ఇంటర్ విద్యార్థులకు బ్యాగు, బెల్టు, టై, బూట్లు, సాక్సులు గత ప్రభుత్వాలు ఇప్పటివరకు ప్రభుత్వాలు పాఠశాలలకే పెద్దపీట వేశాయి. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించింది. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా తొలిసారి ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లోని సుమారు 2 లక్షల మంది విద్యార్థులకు కాలేజీ బ్యాగు, బెల్టు, టై, నల్లటి బూట్లు, సాక్సులు అందజేయనుంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇప్పటికే ఆయా సంస్థలకు చేరాయి.తొలి వారంలోనే వాటి పంపిణీ పూర్తి కానుంది. విద్యార్థులకు యూనిఫాంతో పాటు అందజేసే బూట్లు, సాక్సులు, టైలు, బెల్టులు, గురకుల్లాలోని విద్యార్థులకు అందజేసే దుప్పట్లు, ప్లేట్లు, గ్లాస్లు ప్రతి ఒక్కటి నాణ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ టెండర్లను పిలిచింది. మిగిలిన ఆర్డర్లను టిజిఎస్‌సిఒ, టిజిఎల్‌ఐపిసి, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ టిజిటిపిసిలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తున్నది రూ.687.78 కోట్లు మాత్రమే.

# మాదిగ, ఉపకులాలా, పల్లెలు బస్తీలు, విద్యా కేంద్రాల లుగా వికసించాలి.

**- వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు**





**ఖమ్మం/అంబేద్కర్ నగర్/ జూన్14/(పీపుల్స్ న్యూస్)** మాదిగ మాదిగ ఉపకులాల పల్లెలు విద్యా కేంద్రాలుగా వికసించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ స్పష్టం చేసారు నేడు నేలకొండపల్లి మండల పరిధిలోని(అంబేద్కర్ నగర్ )గువ్వలగూడెంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మాదిగ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో చదువులపై అవగాహన చైతన్య సదస్సును గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ చైతన్య సదస్సులో ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం. ఆర్. పి. ఎస్. ఎం. ఎస్. పి. ల అధినేత సామాజిక ఉద్యమాల రథసారథి మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలు కోసం భారతదేశ వ్యాప్తంగా మూడు దశాబ్దాలు పైబడి ఈ దేశంలో రాష్ట్రంలో అనేక పోరాటాలు నిర్బంధాలను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను సాధించుకోవడం జరిగింది. ఆ సాధించుకున్న వర్గీకరణ పలాలను మాదిగ మాదిగ ఉప కులాల విద్యార్థిని విద్యార్థులు అందుకోవాలి అంటే అందుకు చదువు ఒక్కటే మార్గమని అది కేవలం చదువుతోనే సాధ్యమవుతుందని ఆనందరావు మాదిగ స్పష్టం చేసారు మాదిగ పల్లెలో మాదిగ ఉప కులాల పల్లెలోని పిల్లల తల్లిదండ్రులు వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన తెలియజేసారు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించిన సంగతి సమాజానికి విదితమేనని అందులో భాగంగా వృద్ధుల వితంతువుల పెన్షన్ అయితేనేమి వికలాంగుల పెన్షన్ పెంపైతేనేమి గుండె జబ్బుల విషయంలో ఆరోగ్యశ్రీ కార్డు అయితే నేమి ఆకలికేకల యాత్ర రూపంలో పాదయాత్రలు చేసి బియ్యం కోట పెంచే విషయంలో అయితేనేమి మహిళలపై హత్యలు అత్యాచారాలు జరుగుతున్న సందర్భంలో వారికోసం పోరాటాలు నిర్వహించి చట్టాలు సాధించిన సంగతి సమాజం మొత్తానికి తెలుసని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు గ్రామంలో విద్య అవగాహన పై జరిగిన ఈ సదస్సులో వంగూరి పెద్ద బంగారు మాదిగ, వంగూరి మహేష్ రావు మాదిగ, కొలకపొంగ వీరబాబు, కొత్తపల్లి ఏసు మాదిగ,సిద్దుల వీరభద్రం, మాతంగి శ్రీను మాదిగ, మాతంగి వెంకటేశ్వర్లు, కులగపొంగు సుందరయ్య, కొలకపొంగ బుచ్చమ్మ, కొలకపొంగు ఉమేష్, కోలకపొంగు ప్రవీణ్, విద్యార్థినీ విద్యార్థులు వంగూరి బ్యుల మాదిగ, కొలకపొంగు రాంచరణ్, కొలకపోంగు రాజేశ్వరి, కోలకపొంగు రాజ్యలక్ష్మి, కొలకపొంగు పూజ, వంగూరి గౌతమ్, కీర్తి,వంగూరి వజ్రమ్మ, కొలికపొంగు పిచ్చమ్మ,దున్న ఏసు, మని, పాల్గొన్నారు.

## అబ్బా పూర్ లో రైతుకు నష్టం నాలుగు టేకు చెట్లు అగ్నికి ఆహుతి




**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 14(పీపుల్స్ న్యూస్)** అబ్బాపూర్ గ్రామానికి చెందిన రైతు ఉయ్యాల మధుకర్‌కు చెందిన నాలుగు టేకు చెట్లు మంటలకు ఆహుతయ్యాయి. సమీపంలోని మొక్కజొన్న పొలాల నుంచి మంటలు వ్యాపించి ఈ ఘటన జరిగినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఘటన సమయంలో రైతు అక్కడ లేకపోవడంతో మంటలు ఎలా చెలరేగాయి, ఎవరు మంటలు పెట్టారు అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో రైతుకు ఆర్థిక నష్టం వాటిల్లింది

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గుడ్‌న్యూస్ - 'అన్న, అక్క' వస్తారు, డిజిటల్ పాఠాలు చెబుతారు!



**హైదరాబాద్:** శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎంతగానో పురోగమిస్తున్నాం. రోజురోజుకు ఎన్నో కొత్త కొత్త సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే వీటిపై చాలా మంది విద్యార్థులకు అవగాహన ఉండటం లేదు. ఈ నేపథ్యంలో రోజురోజుకూ సాంకేతికంగా వస్తున్న మార్పులను సర్కారు పాఠశాలల విద్యార్థులు అందిపుచ్చుకునేలా తెలంగాణ పాఠశాల విద్యాశాఖ అన్న-అక్క మెంటార్?షిప్ అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఈ మేరకు డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రభుత్వ బడులకు వెళ్లి 6 నుంచి పదో తరగతుల విద్యార్థులకు పాఠాలను బోధిస్తారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) డేటాసైన్స్ వంటివాటిపై అవగాహన కల్పించనున్నారు. అందుకు వారికి రెండు క్రెడిట్లను కేటాయిస్తారు. నూతన విద్యాసంవత్సరంలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్ : అన్న-అక్క మెంటార్?షిప్ పైలట్?ప్రాజెక్ట్ విజయవంతమైంది. గత విద్యాసంవత్సరం 15 డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీలకు చెందిన 184 మంది విద్యార్థులు ఇంటర్న్?షిప్?లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి పిల్లలకు బోధించారు. 6-8 తరగతుల పిల్లలకు ఏఐ కాన్సెప్టులు, పైథాన్?పై ప్రాథమిక అంశాలు, కృత్రిమ మేధ నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైందని భావించిన విద్యాశాఖ కొత్త విద్యాసంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.అన్న-అక్క మెంటార్‌షిప్‌నకు అర్హతలుజనరల్ డిగ్రీ ఐదో సెమిస్టర్ విద్యార్థులు ఈ ఇంటర్న్‌షిప్‌నకు అర్హులు. అప్రెంటిస్‌షిప్ డిగ్రీ చదువుతుంటే మూడో సెమిస్టర్ వారు పాల్గొనవచ్చు.ఇంటర్న్‌షిప్‌లో భాగంగా 30 గంటలపాటు విద్యార్థులకు బోధించాలి. ఇందుకు వారికి ఒక క్రెడిట్ ఇస్తారు.కోడ్‌మిత్ర అనే పోర్టల్ ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 196 కళాశాలల నుంచి 39,828 మందికి ఇంటర్న్‌షిప్ కల్పిస్తారు. వారిని 8,522 పాఠశాలల్లో బోధనకు పంపిస్తారు.పాఠశాల స్థాయిలో హెడ్ మాస్టర్లు, నోడల్ టీచర్లు ఈ తరగతుల నిర్వహణ బాధ్యతలు తీసుకుంటారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోంది. వాటిలో ముఖ్యంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, ఏకరూప దుస్తుల పంపిణీ లాంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్?ఫాస్ట్? అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ విద్య బోధించేందుకు చర్యలు చేపట్టింది.ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ (2026-27) అకాడమిక్ ఇయర్ నుంచి 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానున్నట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్? నికోలస్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. క్యూర్ - కోర్ ఏరియా( కోర్ అర్బన్ ఎకానమీ) పరిధిలోని 529 చోట్ల యూకేజీ విద్యను అమలు చేయనున్నారు.జూన్? 15న విద్యాసంస్థల పునః ప్రారంభం : ఈ ఏడాది నూతన విద్యా సంవత్సరం జూన్? 15 సోమవారం నుంచి మొదలుకానుంది. వాస్తవానికి జూన్? 12న విద్యాసంస్థలు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ 13 రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్?లో మార్పులు చేశారు. జూన్? 13 రెండో శనివారం సెలవుకు బదులుగా జులై 11న తరగతులు నిర్వహించనున్నారు.బ్రేక్?ఫాస్ట్?, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాటు : ఈసారి పూర్వప్రాథమిక(ప్రీ ప్రైమరీ) విద్యలో చేరిన పిల్లల నుంచి జూనియర్? కాలేజీ విద్యార్థుల వరకు ఉదయం అల్పాహారంతో పాటుగా మధ్యాహ్నం భోజనం అందించేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకే చోట బ్రేక్?ఫాస్ట్?ను తయారు చేయించి అన్ని పాఠశాలలకు పంపేందుకు వీలుగా సెంట్రలైజ్డ్ కిచెన్? ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఏపీలో ఇప్పటికే హారే రామ సంస్థ పలు ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం తయారు చేసి పంపుతున్నారు. ఈ విధానాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందేవిధంగా ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

# 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘన విజయం.



**ఖమ్మం /కామంచికల్ /జూన్ 14/(పీపుల్స్ న్యూస్ )** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రా.ఈ), కామంచికల్‌లో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. దాదాపు 24 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు (హెచ్ఎం) , జి. రామమూర్తి , ఎం. అనంతరాములు , ఎం.డి. ఉమర్ , టి. వీరయ్య , ఎం.డి. షమీమ్ తలత్ , టి. బుచ్చిబాబు పి. ప్రసూన , ఎం. రోహిణి , వై. ప్రేమలత , ఎ. రమాదేవి లను పూలతో ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థుతో ముఖాముఖి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా 2001-2002 బ్యాచ్ నుండి పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన బొడా రమేష్ ప్రస్తుతం వరంగల్‌లో ఐటీ సీఐగా విధులు నిర్వహిస్తున్నారని, అలాగే యాట రంగారావు,మాలోతు రమేష్, భూక్య ఉపేందర్ పోలీసు శాఖలో,మేకల సైదులు ఆర్మీ డిపార్ట్మెంట్ లో,భూక్యా వీరన్న దీ౹జూ ఢిల్లీలో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రాగి సత్యనారాయణ సర్వేయర్, అంబేద్కర్ రియల్ ఎస్టేట్, పుల్లారావు గ్రానైట్ ఫీల్డ్, కొప్పెర సత్యనారాయణ వ్యవసాయం, నామాల నాగరాజు హాస్పటల్ మేనేజ్మెంట్,బొడా వీర ౹ూంర్ ప్రొఫెసర్(ప్రయివేట్),తాటి శ్రీకాంత్ చీ౹ూ× హైవే ఆఫీసర్, షేక్ జానీ తదితరులు ప్రైవేట్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి 2002 10ౕష్ట్ర బ్యాచ్‌కు మంచి గుర్తింపు తీసుకువచ్చారని,మగ వారికేమి తక్కువ ఏమి కామంటూ,ఆడపిల్లలు స్వంత వ్యాపారంలో ఎదిగి న వారిలో కల్యాణి,పద్మజ,జ్యోతి,విప్రో ×లో సుజాత,కొందరు వ్యవసాయ రంగంలో ఎదిగిన వారు కూడా ఉన్నారని వారిని కూడా కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని పూర్తిగా 2001-2002 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు, విద్యార్థినులే స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని నిర్వహించుకోవడం విశేషం. వివిధ జిల్లాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థినులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.మధ్యాహ్న భోజనానంతరం ఉపాధ్యాయుల సన్మానం, మాటామంతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం టీ బ్రేక్ తర్వాత అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. పాఠశాల రోజులను సరదాగా జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు. తదనంతరం వినోద కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం కార్యక్రమాన్ని ముగించారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ అందరి హృదయాలలో చిరస్మరణీయ జ్ఞాపకంగా నిలిచింది.

## మెట్‌పల్లి తహసీల్దార్ సంతకం ఫోర్జరీ.. నలుగురు అరెస్టు



**జగిత్యాల** జిల్లాలో ఏకంగా మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలను సృష్టించి, భూమిని వేరే వారికి రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పట్టనంలోని ఆరపేట వార్డు శివారులోని సర్వే నంబర్ 191 భూమికి సంబంధించిన నకిలీ ఆబాది సర్టిఫికెట్ తయారు చేశారు. ఇందుకోసం మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేయడమే కాకుండా, ప్రభుత్వ కార్యాలయాల ముద్రలను పోలిన నకిలీ స్టాంప్‌లన తయారు చేశారు. వాటి సాయంతో సర్వే నంబర్ 191 భూమిని ఇతరుల పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేయించారు.నకిలీ పత్రాల ఆధారంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లుగా బయటపడటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నేరం రుజువు కావడంతో తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకలీ స్టాంప్‌లతో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన రాజులదేవి నర్సయ్య, కలికోట వేణు, గోలపు గణేశ్, పాకాల రాజేశ్‌లను మెట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బర్ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేసి అక్రమ లావాదేవీలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## రాష్ట్రంలో ఈ మూడు రోజులు భారీ వర్షాలు : వాతావరణశాఖ



**హైదరాబాద్:** తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురందించింది. రాగల 3,4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు నెమ్మదిగా కదులుతున్నాయని, వచ్చే నాలుగైదు రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం ఉందని వెల్లడించింది. ఈనెల 18, 19,20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మరో 3 రోజులపాటు మార్పు ఉండదని పేర్కొంది. ఇవాళ, రేపు కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.విస్తరించి ఉన్న ద్రోణి : దక్షిణ కోస్తాంధ్రకు ఆనుకుని ఉన్న ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా దక్షిణ తమిళనాడు వరకు , సముద్రమట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు మధ్య విస్తరించి ఉందని వాతావరణశాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి సోలాపూర్, హైదరాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం, కళింగపట్నం, పారాదీప్, బరిపడ, పురూలియా, ధన్‌బాద్, ముజఫర్?పూర్ మీదుగా కొనసాగుతున్నట్లుగా ఐఎండీ వెల్లడించింది.వర్షాల నేపథ్యంలో పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి : వర్షాల నేపథ్యంలో విద్యుత్?శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. క్షేత్రస్థాయిలో ఉండని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వర్షం సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారులు నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనన్నారు. అవసరం అయితే తాను కూడా వచ్చి పరిశీలిస్తానన్నారు. వర్షం వల్ల ట్రాఫిక్ జామ్? అయితే బాధ్యులపై చర్యలు తప్పవని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వర్షాలు, ప్రకృతి విపత్తులపై సమీక్ష నిర్వహించిన సీఎం వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మానవ తప్పిదాల వల్ల సమస్య వస్తే సహించేది లేదన్నారు. ట్రాఫిక్? డిపార్ట్?మెంట్?లో తక్షణమే ఖాళీల భర్తీ చేయాలన్నారు. వర్షాల సమయంలో క్యూర్? ఏరియాలో మునిసిపల్, పోలీస్ అధికారుల మధ్య సమన్వయం లేదని అన్నారు. వాటర్ లాగింగ్ పాయింట్, బ్లాక్? స్పాట్లు, ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల డేటా ఆధారంగా వర్షాల సమయంలో పనిచేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు చేపట్టాలి : వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణ? మాన్యువల్ ప్రకారం జరగాలని స్పష్టం చేశారు. వర్షాలు, ప్రకృతి విపత్తులపై సమీక్ష నిర్వహించిన సీఎం వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టుల సీఈలు, ఎస్?సీలు సీజన్?లో స్థానికంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులను వదిలివస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేస్తున్నట్లుగా వెల్లడించారు. ఇరిగేషన్? మెట్రో వాటర్? బోర్డు, ఆర్?డబ్ల్యూఎస్? అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

## వర్షాల వేళ కాటేస్తున్న కరెంట్ తీగలు - రోడ్లపై వెళ్లేటప్పుడు ఈ జాగ్రత్తలు పాటిస్తే సేఫ్!



రాష్ట్రంలో ఇటీవల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలుచోట్ల చెట్లు విరగటంతో పాటు వాటిని ఆనుకుని ఉన్న కరెంట్? తీగలు తెగిపోతున్నాయి. అదే సమయంలో ఆ తీగలకు కరెంట్ ప్రసరించడం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ షాక్?లపై అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో విద్యుత్ సంస్థలు సైతం అప్రమత్తమయ్యాయి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలకు ఉపక్రమించాయి.అధికంగా గ్రేటర్? హైదరాబాద్?లోనే : హైదరాబాద్‌లో భారీ వర్షాల సమయంలో కరెంట్ ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన రెండు రోజుల్లో కరెంట్? తీగల వల్ల పాతబస్తీలో ఇద్దరు, అల్వాల్?లో మరో ఇద్దరు మొత్తం నలుగురు మృత్యువాత పడ్డారు. అంతకుమందు రోజు పాతబస్తీలోని బండ్లగూడ వద్ద స్ట్రీట్ లైట్ కరెంట్ తీగలు తెగిపడిపోయాయి. అప్పుడే ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు తెగిపడిన తీగలు గుర్తించకపోవడంతో విద్యుత్ షాక్?తో మృతి చెందారు. ప్రాణాలు కోల్పోయిన వారు జాఫర్, అబూలుగా గుర్తించారు. ఈ విధంగా తెగిన విద్యుత్ తీగలను సకాలంలో తొలగించట్లేదని నగరవాసులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.తండ్రీకుమార్తెల మృతి : మేడ్చల్?-మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 2:45 గంటల సమయంలో భారీ గాలివాన కారణంగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. ఈ క్రమంలో లాల్‌బజార్ సెక్షన్ పరిధిలోని టెలికాం కాలనీ, రోడ్ నెం.7, హౌస్ నెం. 1-30-24/7 సమీపంలో ఒక భారీ వృక్షం నేలకూలి అక్కడ పార్క్ చేసి ఉన్న కారుపై పడింది. చెట్టు కూలిన సమయంలో వీధి దీపాల విద్యుత్ కేబుల్ కూడా తెగి చెట్టు కొమ్మలతో పాటు కారుపై పడింది. కారు యజమాని సందీప్ భార్య ఆ వైరును పక్కకు తొలగించేందుకు ప్రయత్నించగా ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన సందీప్, ఆయన కుమార్తె రితికకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. ఈ విషాద సంఘటనలో సందీప్, రితిక దురదృష్టవశాత్తు మృతి చెందగా, సందీప్ భార్య ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.అధికారుల హెచ్చరికలు : తెగిపడిన విద్యుత్ తీగలు, స్తంభాలను వర్షం సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షాల సమయంలో చెట్ల కింద నిలబడటం, వాటి కొమ్మలను స్వయంగా తొలగించే ప్రయత్నాలు చేయొద్దన్నారు. సమీప టీజీఎస్పీడీసీఎల్ అధికారులకు తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, తీగలు తెగిపడటం, ఇతర అత్యవసర సమస్యలు ఉంటే వెంటనే 1912కు కాల్ చేసి అధికారులకు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేస్తున్నారు.

# నోట్ల కట్టలతోనే... నో కామెంట్స్.

- అధికారులను సవాల్ చేస్తున్న అక్రమ నిర్మాణం..?
- ప్రజల హెచ్చరికలు బేఖాతరు.. అదనపు అంతస్తుల నిర్మాణం జోరుగా.






**కూకట్ పల్లి : జూన్ 14 (పీపుల్స్ న్యూస్)**
కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీ ప్రాంతంలో కొనసాగుతున్న ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణం తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారింది. స్థానికుల ఆరోపణల ప్రకారం, సంబంధిత భవనానికి గ్రౌండ్ ప్లస్ రెండు (+o2) అంతస్తుల నిర్మాణానికే అనుమతులు ఉన్నప్పటికీ, నిర్మాణ దారుడు అదనంగా మూడు అంతస్తులు నిర్మిస్తూ గ్రౌండ్ ప్లస్ ఐదు (o5) అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సర్వే నంబర్ 177, ఇంటి నంబర్ 2-22-311/ఊ/1 వద్ద జరుగుతున్న ఈ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు చర్యలు లేకపోవడంతో స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది. భవనం అంతస్తులు పెరుగుతున్నా, అధికారుల మౌనంకొనసాగుతుండటంప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చట్టాలు సామాన్యులకేనా..?**
చిన్నచిన్న నిర్మాణాలకే నోటీసులు జారీ చేసే అధికారులు, భారీ స్థాయిలో జరుగుతున్న ఈ నిర్మాణ ఉల్లంఘనను ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా కుమ్మక్కు కారణంగానే అక్రమ నిర్మాణం నిరాటంకంగా కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రజల భద్రతతో చెలగాటమా..?**
అనుమతులకు మించి నిర్మిస్తున్న అంతస్తులు భవిష్యత్తులో భద్రతా సమస్యలకు దారితీయవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ ప్రమాణాలు, నాణ్యతా నియమాలు పాటించకపోతే భవనం స్థిరత్వంపై ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి..?**
అనుమతులకు మించి నిర్మించిన అంతస్తుల ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిన అభివృద్ధి రుసుములు, ఇతర ఫీజులను తప్పించుకునే ప్రయత్నం జరుగుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**కార్మికుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ..?**

భవన నిర్మాణ పనుల్లో నిమగ్నమైన కార్మికులకు కనీస భద్రతా చర్యలు కూడా అమలు కావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. హెల్మెట్లు, సేఫ్టీ బెల్టులు, రక్షణ వలలు లేకుండానే ఎత్తైన అంతస్తుల్లో పనులు కొనసాగుతుండటంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు.

## కృష్ణా నదిలో పడవ బోల్తా - నలుగురు మృతి



**పల్నాడు జిల్లా:** తాత మనవళ్లు, అత్తమామలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెలు, బావ మరదలు, చిన్నారులతో సంతోషం నిండిన ఆ ఇంట్లో పడవ ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. అప్పటివరకూ కుటుంబ సభ్యులు, బంధువుల చిరునవ్వులు, పలకరింపులతో సందడిగా ఉన్న ఇంట్లో నలుగురి మృతితో ఆర్తనాదాలు ప్రతిధ్వనించాయి. వేసవి సెలవులు ముగియడం, పాఠశాలలు తెరుచుకోవడంతో చివరి ఆదివారం సరదాగా గడపాలని పల్నాడు జిల్లా కోనూరు వచ్చిన గంధం గంగయ్య కుటుంబ సభ్యులు ఊహించని ఘటనతో కన్నీరు మున్నీరవుతున్నారు. అందరూ సరదాగా గడిపేందుకు : ఏపీలోని పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోనూరులో తీవ్ర విషాదం నెలకొంది. కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు మృత్యువాత పడ్డారు. కోనూరులోని గంధం గంగయ్యకు ఒక కుమారుడు, కుమార్తె. వీరికి వివాహాలు అయ్యాయి. గంగయ్య కుమారుడికి ఇద్దరు, కుమార్తెకు ఇద్దరు పిల్లలు. వేసవి సెలవులు పూర్తయి సోమవారం నుంచి పూర్తిస్థాయిలో పాఠశాలలు తెరుచుకుంటున్న నేపథ్యంలో అందరూ సరదాగా గడిపేందుకు గంగయ్య ఇంటికి వచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కబుర్లు చెప్పుకుంటూ కాలపేక్షం చేశారు. ఆ తర్వాత గ్రామ సమీపంలోని కృష్ణా నది తీరానికి వెళ్లారు. పిల్లలు అవతల ఒడ్డుకు వెళ్దామని అడగడంతో నాటు పడవలో మట్నత్తం 9 మంది బయలుదేరారు. అవతల ఒడ్డుకు చేరుకున్నాక పడవ నుంచి దిగే సమయంలో అందరూ ఒకవైపుకు రావడంతో బోల్తా పడింది.నీటిలో గల్లంతయిన నలుగురు : ఊహించని ఘటనలో 9 మంది నీటిలో మునిగిపోయారు. వీరిలో ఐదుగురు క్షేమంగా నది నుంచి బయటపడ్డారు. నలుగురు నీటిలో గల్లంతయ్యారు. వెంటనే గ్రామస్తులు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకొని గాలింపు చేపట్టారు. ముందుగా మూడు మృతదేహాలను వెలికితీశారు. ఆ తర్వాత మరో యువకుడి మృతదేహం బయటకు తీశారు. గంధం సంధ్య, గంధం సైనీ, బత్తుల కార్తీక్, కొనత చైతన్య మృతిచెందారు. అప్పటివరకు బంధువులు, చిన్నారులతో కళకళలాడిన ఇంట ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి.మిన్నంటిన ఆర్తనాదాలు : కళ్ల ముందే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు విగత జీవులుగా మారడంతో గంగయ్య ఇంట్లో ఆర్తనాదాలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో ఆడుతూ పాడుతూ కాలక్షేపం చేసిన పిల్లలు కొన్ని క్షణాల్లోనే నీట మునిగి ప్రాణాలు కోల్పోవడంతో వారంతా కన్నీరుమున్నీరవుతున్నారు. ఊహించని ఘటనతో అసువులు బాసిన చిన్నారుల్ని చూసి తీవ్ర శోకంలో మునిగిపోయారు. పరిమితికి మించి పడవలో ప్రయాణించడం వల్లే ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు."మృతుల్లో ఒకరిది చిలకలూరిపేట, మరొకరిది మర్రిచెట్టు పాలెం, మరో ఇద్దరు పిడుగురాళ్లలో ఉంటున్నారు. చూసి వెళదామని ఇక్కడికి వచ్చారు. ఆ పది మంది పడపై నదిలోకి వెళ్లారు. ఏం జరిగిందో తెలియదు కాసేపటికి పడవ తిరగబడింది. వారంతా చేతులెత్తి అరుస్తున్నారు. ఆ సమయానికి నా భర్త ఐదుగురిని కాపాడారు. అదే సమయానికి మిగతా నలుగురు మునిగిపోయారు" - స్థానికులు

# మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు







MALKAJGIRI POLICE COMMISSIONERATE
TRAFFIC ENFORCEMENT – WEEKLY REPORT (07.06.2026 TO 13.06.2026)

A FOCUSED INITIATIVE TO STRENGTHEN ROAD SAFETY AND MAINTAIN UNINTERRUPTED TRAFFIC MOVEMENT

Don't drive under the influence—drive under control.

| S NO | VIOLATION | CHALLANS IMPOSED |
|---|---|---|
| 1 | Cell phone driving | 1855 |
| 2 | Triple riding | 1890 |
| 3 | Over speed | 593 |
| 4 | Signal jump | 1142 |
| 5 | Wrong side driving | 6823 |
| 6 | Obsrtuction of carriage way | 11416 |

DON'T DRINK AND DRIVE

DRUNK & DRIVE CASES

| SNO | POLICE STATION | BOOKED CASES |
|---|---|---|
| 1 | Begumpet Tr.PS | 8 |
| 2 | Trimulgerry Tr.PS | 3 |
| 3 | Gopalapuram Tr.PS | 8 |
| 4 | Alwal Tr.PS | 11 |
| 5 | Malkajgiri Tr.PS | 16 |
| 6 | Jawaharnagar Tr. PS | 10 |
| 7 | Uppal Tr.PS | 10 |
| 8 | Kushaiguda Tr.PS | 20 |
| 9 | Ghatkesar Tr.PS | 10 |
| 10 | L.B Nagar Tr.PS | 28 |
| 11 | Vanasthalipuram Tr.PS | 0 |
| | TOTAL | 124 |

A TOTAL OF ( 175 ) DD CASES WERE DISPOSED AND ( 0 ) DRUNKEN DRIVE WERE SENT TO JAIL LAST WEEK

CONTACT US:
8712662999 https://malkajgiripolice.telangana.gov.in/ @MKJTRAFFIC

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 14 (పీపుల్స్ న్యూస్) :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు, దీని ఫలితంగా (124) మంది నిందితులను పట్టుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనాలు 112, త్రిచక్ర వాహనాలు 7, నాలుగు చక్రాల వాహనాలు 5, నిందితులను వారి రక్తంలోని ఆల్కహాల్ స్థాయిల ఆధారంగా (115) మంది నిందితులలో బీఏసీ స్థాయిలు 36 ఎంజీ/100 ఎంఎల్ నుండి 200 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఉన్నాయి.(6) మంది నిందితులలో బీఏసీ స్థాయిలు 201 ఎంజీ/100 ఎంఎల్ నుండి 300 ఎంజీ /100 ఎంఎల్ మధ్య ఉన్నాయి.(3) మంది నిందితులలో బీఏసీ స్థాయిలు 300 ఎంజీ /100 ఎంఎల్ కంటే ఎక్కువగా ఉన్నాయి.నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని మల్కాజిగిరి పోలీసులు మరోసారి స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వారిపై 'భారతీయ న్యాయ సంహిత, 2023'లోని సెక్షన్ 105 (హత్యగా పరిగణించబడని నరహత్య – కింద కేసులు నమోదు చేస్తారు. ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష , జరిమానా విధించబడుతుంది.గత వారంలో న్యాయస్థానాలలో మొత్తం (175) మద్యం సేవించి వాహనం నడిపిన (డీడీ) కేసులు పరిష్కరించబడ్డాయి. వీటిలో(0) మందికి జైలు శిక్ష , జరిమానా విధించారు. ఓ వ్యక్తికి జరిమానా , సామాజిక సేవ విధించారు. (174) మందికి కేవలం జరిమానా మాత్రమే విధించారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**గుమ్మడిదల, జూన్ 14:** మద్యానికి బానిసై మనస్తాపానికి గురైన ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని దోమడుగు గ్రామంలో చోటుచేసుకుంది.గుమ్మడిదల సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. దోమడుగులో నివాసం ఉంటున్న రాజు అనే వ్యక్తి స్థానికంగా ఉన్న హెట్రో కంపెనీలో ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా కుటుంబానికి దూరంగా ఒంటరిగా ఉంటున్న రాజు, మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే తీవ్ర మనస్తాపానికి గురైన రాజు, ఆదివారం తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీనిపై మరింత దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు భద్రతా భావన కల్పించాల్సిన అవసరం ఉంది

**మహిళల భద్రత, గౌరవం కోసం స్టాండ్ విత్ హర్ ప్యానెల్ చర్చ**







**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 14 (పీపుల్స్ న్యూస్) :** మహిళల భద్రత, గౌరవం, సమానత్వంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా నాలుగో విడత ప్యానెల్ చర్చ శనివారం హైదరాబాద్‌లోని వీహబ్ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీలో జరిగింది. "ప్రజా స్థలాలు అందరివే -- పురుషుల ఉనికి, వారి ప్రవర్తన (ప్రజా ప్రదేశాల్లో లైంగిక వేధింపులు)" అనే అంశంపై ఈ చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి చారు సిన్హా, ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, ది హిందూ బిజినెస్ లైన్ రెసిడెంట్ ఎడిటర్ రిచా మిశ్రా, నటుడు-దర్శకుడు రాహుల్ రవీంద్రన్ పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్టు ఉమా సుధీర్ ఈ చర్చకు సమన్వయకర్తగా వ్యవహరించారు. సమాజంలో మహిళలు ప్రజా ప్రదేశాల్లో ఎదుర్కొనే అసౌకర్యాలు, వేధింపులు, భయాందోళనలపై ఈ చర్చలో విస్తృతంగా చర్చించారు. మహిళలపై అసభ్యంగా చూడటం, ఈవ్ టీజింగ్, అనుచిత వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు గురిచేయడం వంటి ప్రవర్తనలు వారి స్వేచ్ఛ, సంచార హక్కు, భద్రతా భావనలను దెబ్బతీస్తాయని ప్యానెల్ సభ్యులు పేర్కొన్నారు. ప్రజా స్థలాలు అందరికీ సమానంగా చెందుతాయని, వాటిని మహిళలకు సురక్షితంగా, ఆహ్వానకరంగా మార్చడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చారు సిన్హా మాట్లాడుతూ మహిళల భద్రత అనేది కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదన్నారు. ప్రతి వ్యక్తి తన ప్రవర్తన ద్వారా మహిళలకు భద్రతా భావన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "మీ ఉనికి ఒక ఎంపిక. మీ చుట్టూ ఉన్న మహిళలకు మీరు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలి" అని ఆమె పేర్కొన్నారు. తన జీవితంలో అవకాశాలు కల్పించి, అవసరమైన సమయంలో అండగా నిలిచిన పురుషులకు తాను ఎల్లప్పుడూ కృతజ్ఞురాలినని తెలిపారు. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా సంచరించగల వాతావరణం ఏర్పడాలంటే సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. మహిళలు సురక్షితంగా ఉన్నారనే నమ్మకాన్ని కలిగించే సామాజిక వాతావరణాన్ని నిర్మించడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. నటుడు, రచయిత, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా పురుషులు నమ్మకం కలిగించే వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు. మహిళల మాటలను వినడం, అర్థం చేసుకోవడం, వారికి మద్దతుగా నిలవడం ఎంతో ముఖ్యమని అన్నారు. రిచా మిశ్రా మాట్లాడుతూ మహిళలకు అండగా నిలిచే పురుషుడు బలహీనుడు కాదని, నిజానికి అతడే మరింత బలమైన వ్యక్తి అని పేర్కొన్నారు. కుటుంబం, కార్యాలయం, సమాజం అనే తేడా లేకుండా మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం, భద్రత కల్పించేందుకు పురుషులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చర్చను నిర్వహించిన ఉమా సుధీర్ మాట్లాడుతూ, మహిళలపై వివక్ష, వేధింపులు, అన్యాయాల విషయంలో పురుషులు మౌనంగా ఉండకుండా స్పందించాలని కోరారు. మహిళల కోసం నిలబడటం, అన్యాయాన్ని ప్రశ్నించడం నిజమైన బాధ్యతాయుతమైన పురుషత్వానికి నిదర్శనమని అన్నారు.స్టాండ్ విత్ హెర్ ప్రచారం ఏడాది పొడవునా కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమం. ప్రతి నెలా ఒక ప్రత్యేక అంశంపై చర్చలు నిర్వహిస్తూ మహిళా-పురుషుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడం, లింగ సమానత్వంపై చైతన్యం కల్పించడం, సానుకూల సామాజిక మార్పును ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ నెల నిర్వహించిన "ప్రజా స్థలాలు అందరివే" అనే చర్చలో మహిళల భద్రతకు కేవలం చట్టాలు, వ్యవస్థలు మాత్రమే కాకుండా వ్యక్తిగత బాధ్యత, పరస్పర గౌరవం, సామాజిక చైతన్యం కూడా కీలకమని ప్యానెల్ సభ్యులు అభిప్రాయపడ్డారు. మహిళలు భయరహితంగా, గౌరవప్రదంగా జీవించే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# 'కోయిలసాగర్?కు కొత్తందాలు' - పర్యాటక అభివృద్ధి కోసం రూ.9.50 కోట్లు మంజూరు



**మహబూబ్‌నగర్ :** వర్షాకాలం వచ్చిందంటే చాలు కోయిలసాగర్ అందాలు వీక్షించేందుకు పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో తరలి వస్తుంటారు. జలాశయాలు, ఎత్తైన కొండల మధ్యలో దీవులు, పచ్చని పంట పొలాలతో, రిజర్వాయర్ గేట్ల నుంచి జాలువారే జలసవ్వడులు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో లైఫ్?లో ఒక్కసారైనా చర్శిడాలని అనిపించక మానదు. అంతటి అద్భుత అందాలకు ప్రస్తుతం అదనపు హంగులు జోడించనున్నారు. పాలమూరు జిల్లాలోనే ఉత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి.గత కొన్నేళ్లుగా ఎలాంటి వసతులు లేవు : కోయిలసాగర్?కు ప్రతి సంవత్సరం సందర్శకులు ఎంతో మంది వస్తూనే ఉంటారు. అలాంటిది అక్కడ సరైన సౌకర్యాలు, వసతుల్లేక, అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్నేళ్లుగా పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీలు వస్తూనే ఉన్నాయి. ఇప్పటి వరకు రూ.3.50 కోట్లు కేటాయించారు. ఆ నిధులు సరిపోవని, మరిన్ని నిధులు కేటాయించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్?రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ఇటీవల రూ.9.50 కోట్లు మంజూరయ్యాయి. ఫలితంగా త్వరలో పనులు పట్టాలెక్కనున్నాయి.లక్నవరానికి ఏమాత్రం తీసిపోదు : ములుగు జిల్లాలోని లక్నవరం జలాశయ అందాలకు కోయిలసాగర్ ఏమాత్రం తీసిపోదు. ఈ రెండింటికి ఎన్నో పోలికలున్నాయి. కొండల మధ్య జలాశయం, పచ్చని అడవులు, మధ్యలో ద్వీపాలతో మతిపోయేలా ఉంటుంది. దీనిలాగే ఇక్కడ కూడా సుదూరాన కొండలున్నాయి. లక్నవరం సరస్సు మధ్యన దీవుల్లో హరిత కాటేజీలున్నాయి. మరిన్ని నిధులు కేటాయించి దీవుల్లో కాటేజీలు నిర్మించవచ్చు.పర్యాటకుల ఆకర్షణగామార్చవచ్చు : వేలాడే ఊయల వంతెనలు, బోటింగ్, సేద తీరడానికి గుడారాలు, నైట్? క్యాంపెనింగ్, సైక్లింగ్, బర్డ్ వాచింగ్, అడవుల్లో ట్రెక్కింగ్, సఫారీ రైడింగ్ వంటి ఎన్నో విశేషాలతో పర్యాటకులను ఆకర్షిస్తోంది. అలాగే ఇక్కడ కూడా అలాంటిదే ఏర్పాటు చేయవచ్చు. లక్నవరంలో ప్రీవెడ్డింగ్? షూటింగ్?లకు ఎంతో అనువైన ప్రదేశం. అందుకనే తరచుగా ఫొటోషూట్లు జరుగుతుంటాయి. ప్రతిరోజు వేలాది మంది వస్తుండడంతో ఆదాయం సమకూరుతోంది.ఈ పనులు చేపట్టనున్నారు : వాష్?రూమ్స్?, తాగునీరు, సెక్యూరిటీ క్యాబిన్, పార్కింగ్ ప్లేస్ మొదలైనవి సమకూరనున్నాయి. తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్? (టీజీటీడీసీ) ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టనున్నారు. టెండర్ల ప్రక్రియ త్వరలోనే పూర్తి చేయడానికి కసరత్తు చేస్తున్నారు. స్థలాలు అప్పగించినట్లయితే నెల రోజుల్లోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.మరి ఏమేం చేస్తారంటే : కోయిలసాగర్?కు కొత్త హంగులు రానున్నాయి. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రానికి కుడివైపున పాత కార్యాలయం భవనాలు ఉన్న ప్రాంతంలో రెస్టారెంటు, సమీపంలోనే 10 క్యాటేజీలను నిర్మించనున్నారు. ఇందులో కొన్ని ఎగ్జిక్యూటివ్? కాటేజీలు, మరికొన్ని వెదురుబొంగులతో డీలక్స్? కాటేజీలు నిర్మిస్తారు. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రానికి ఎడమ వైపు పిల్లల పార్కు, ఫుడ్?కోర్టు, ఫ్లవర్? మేడ్చల్?-మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 2:45 గంటల సమయంలో భారీ గాలివాన కారణంగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. ఈ ఏర్పాటు చేయవచ్చు. లక్నవరంలో ప్రీవెడ్డింగ్? షూటింగ్?లకు ఎంతో అనువైన ప్రదేశం. క్రమంలో లాల్‌బజార్ సెక్షన్ పరిధిలోని టెలికాం కాలనీ, రోడ్ నెం.7, హౌస్ నెం. 1-30-24/7 సమీపంలో ఒక భారీ వృక్షం నేలకూలి అక్కడ పార్క్ చేసి ఉన్న కారుపై పడింది. చెట్టు కూలిన సమయంలో వీధి దీపాల విద్యుత్ కేబుల్ కూడా తెగి చెట్టు కొమ్మలతో పాటు కారుపై పడింది. కారు యజమాని సందీప్ భార్య ఆ వైరును పక్కకు తొలగించేందుకు ప్రయత్నించగా ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన సందీప్, ఆయన కుమార్తె రితికకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. ఈ విషాద సంఘటనలో సందీప్, రితిక దురదృష్టవశాత్తు మృతి చెందగా, సందీప్ భార్య ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.అధికారుల హెచ్చరికలు : తెగిపడిన పార్కులు, అడ్వెంచర్స్? స్పోర్ట్స్? ఏరియా, విశ్రాంతి ప్రాంతం, నడకదారులు, బోటింగ్ మొదలైన అదనపు హంగులు రాబోతున్నాయి.కోయిలసాగర్?కు ఇలా వెళ్లాలి : కోయిలసాగర్ డ్యామ్ మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో ఉంది. ఇది హైదరాబాద్ నుంచి ఇది సుమారు 140 నుంచి 160 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సొంత వాహనాల్లో లేదా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా ఇక్కడికి సులభంగా చేరుకోవచ్చు. హైదరాబాద్? నుంచి శంషాబాద్ టూ నేషనల్ హైవే 44 మీదుగా జడ్చర్ల, మహబూబ్?నగర్, దేవరకద్ర మీదుగా కోయిలసాగర్?కు సులభంగా వెళ్లవచ్చుబస్సు ద్వారా ఇలా వెళ్లాలి : హైదరాబాద్ ఎంజీబీఎస్?లో మహబూబ్‌నగర్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాలి. మహబూబ్‌నగర్ బస్టాండ్ చేరుకున్న తర్వాత, అక్కడ నుంచి దేవరకద్ర లేదా నేరుగా కోయిలసాగర్ వైపు వెళ్లే లోకల్ బస్సులు లేదా డీలక్స్ బస్సులు దొరుకుతాయి. బస్సులు అందుబాటులో లేకపోతే లేదా దేవరకద్ర నుంచి ప్రైవేట్ ఆటోలు, టాక్సీలు మాట్లాడుకుని డ్యామ్ వద్దకు చేరుకోవచ్చు.

# ప్రమాదాల నివారణకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు

**- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు -- 281 కేసులు నమోదు.**









**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 14 (పీపుల్స్ న్యూస్) :** నగరంలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి , ప్రమాదాల నివారణకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ నెల 12, 13 తేదీలలో (రెండు రోజుల పాటు) నగరవ్యాప్తంగా విస్తృతంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం సేవించి వాహనాలు నడపడం) తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ మొత్తం 281 మంది వాహనదారులు పట్టుబడ్డారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 281 మందిలో వాహనాల వారీగా ద్విచక్ర వాహనదారులు 219 మంది , త్రిచక్ర వాహనదారులు 30 మంది, కార్లు , ఇతర భారీ వాహనదారులు 32 మంది రక్తంలో ఆల్కహాల్ శాతం ఆధారంగా నమోదైన కేసులు తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, వారి రక్తంలో నమోదైన ఆల్కహాల్ మోతాదు క్రమ సంఖ్య రక్తంలో ఆల్కహాల్ మోతాదు నమోదైన కేసుల సంఖ్య130 - 5054 కేసులు, 251 - 100128 కేసులు, 3101 - 15048 కేసులు, 4151 - 20027 కేసులు, 5201 - 25009 కేసులు, 6251 - 30008 కేసులు, 7300 కి పైగా 07 కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి అపరాధాన్ని సహించేది లేదని, ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని హెచ్చరించారు. నగరంలో రోడ్డు భద్రతను కాపాడటానికి, ప్రమాద రహిత నగరంగా తీర్చిదిద్దడానికి వాహనదారులు మరియు ప్రయాణికులు అందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని అభ్యర్థించారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సిపి సుమతి పర్యటన

-భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన మల్కాజిగిరి పోలీసులు











**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో, జూన్ 14 (పీపుల్స్ న్యూస్)** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితులను అంచనా వేసేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌తో కలిసి బేగంపేటలోని చికోటీ గార్డెన్ ప్రాంతాన్ని సందర్శించారు. వర్షాల ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు, ట్రాఫిక్ అంతరాయాలను తొలగించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. వర్షాకాలంలో పోలీసు సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, రహదారులపై ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సుమతి సూచించారు. అదేవిధంగా, వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తక్షణ సహాయం అందించాలని, విపత్తు నిర్వహణ శాఖ, పౌరసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు.

# మమతా బెనర్జీకి టీఎంసీ రెబల్ ఎంపీ కకోలి దస్తిదార్ తనయుడు లీగల్ నోటీసు



**కోల్‌కతా:** తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో తలెత్తిన సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆ పార్టీ చీఫ్ మమతా బెనర్జీ (దీదీ)కి మరో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ తిరుగుబాటు ఎంపీ కకోలి ఘోష్ దస్తిదార్ తనయుడు డాక్టర్ బైద్యనాథ్ ఘోష్ దస్తిదార్ తాజాగా మమతాబెనర్జీ, పలు వురు ఇతర నేతలకు లీగల్ నోటీసు పంపారు. బారాసాత్ నియోజకవర్గం నుంచి తాను టిక్కెట్ కోరానంటూ తనపై చేసిన వ్యాఖ్యలపై వారంతా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. పార్టీ ఎంపీలు కల్యాణ్ బెనర్జీ, సౌగత్ రాయ్, మహువా మొయిత్రా, సోనాలి గుహకు కూడా ఈ నోటీసులు పంపారు. తాను పంపిన నోటీసులపై స్పందించకుంటే పరువునష్టం దావా వేస్తానని బైద్యనాథ్ హెచ్చరించారు. ఏమిటీ వివాదంమమతాబెనర్జీ ఇటీవల జరిగిన విలేఖరుల సమావేశంలో బారాసాత్ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ కోసం కొందరు వ్యక్తులు తనను సంప్రదించారని చెప్పారు. అయితే పార్టీ నాయకత్వం ఆ ప్రతిపాదనను తోసిపుచ్చిందని తెలిపారు. ఇప్పటికే ఆమె (కకోలి దస్తిదార్) ఎంపీగా ఉన్నారని, తన ఇంట్లోని ప్రతి ఒక్కరూ ఎంపీ లేదా ఎమ్మెల్యే కావాలని ఆమె ఉద్దేశమా? అని ప్రశ్నించారు. దీనిపై బైద్యనాథ్ తన లాయర్ పూజా శుక్లా ద్వారా ఇచ్చిన నోటీసులో ఘాటుగా స్పందించారు. బారాసాత్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తాను కోరలేదని, తనకు అలాంటి ఆసక్తి కూడా లేదని అన్నారు. తాను, తన తల్లి తరచు మద్యం సేవిస్తామని మరో ఎంపీ సోనాలి గుహ చేసిన ఆరోపణలను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమనీ, సమాజంలో పేరున్న వైద్యుడిగా కూడా తన పరువుకు నష్టం కలిగించేలా అవి ఉన్నాయని అన్నారు. తాను పొలిటికల్ నామినేషన్ కోరలేదనే విషయాన్ని ఒప్పుకుంటూ 15 రోజుల్లోగా తనపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బైద్యనాథ్ తల్లి, టీఎంసీ సీనియర్ ఎంపీ కకోలీ దస్తిదార్ ఇటీవల పార్టీకి రాజీనామా చేశారు. బారాసత్ పార్లమెంటరీ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ పదవి నుంచి కూడా వైదొలిగారు. మమతాబెనర్జీకి సుదీర్ఘకాలంగా సన్నిహితురాలిగా పేరున్న దస్తిదార్ పార్టీ పనితీరు, అవినీతి ఆరోపణలు, పాలనాంశాలపై ఇటీవల విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో దస్తిదార్ కుమారుడు బైద్యనాథ్ సైతం మమతాబెనర్జీ, పలువురు టీఎంసీ ఎంపీలకు లీగల్ నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# షో చేయడానికేనా ..

# షోకాజ్..?

- బిన్ చెరువు పరిధిలో నిర్మాణాలపై మౌనం.
- చెరువు పరిరక్షణకు ముప్పుగా బహుళ అంతస్తుల భవనాలు?
- అధికారుల తీరుపై స్థానికుల ఆందోళన













**కుత్బుల్లాపూర్: జూన్ 14 (పీపుల్స్ న్యూస్)** నిజాంపేట్ సర్కిల్-58 పరిధిలోని పెద్దకుంట (బిన్) చెరువు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న నిర్మాణ కార్యకలాపాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. చెరువు పూర్తి ట్యాంక్ లెవల్ ,బఫర్ జోన్ ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, చెరువు సంరక్షణ కోసం పరిమితులు విధించిన ప్రాంతాల్లోనే భారీ స్థాయిలో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతుల పేరుతో చెరువు పరిధిని ఆక్రమిస్తూ అపార్ట్మెంట్ ప్రాజెక్టులు చేపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో హైదరాబాద్ నగర పరిధిలో చెరువుల ఆక్రమణలపై హైడ్రా ప్రత్యేక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, పెద్దకుంట చెరువు విషయంలో మాత్రం సంబంధిత శాఖల స్పందన ఆశించిన స్థాయిలో లేదని స్థానికులు అంటు న్నారు. నిర్మాణ పనులు బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ, సమగ్ర తనిఖీలు లేదా కఠిన చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోందని వారు పేర్కొంటున్నారు.పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం, చెరువుల ఎఫ్టీఎల్ మరియు బఫర్ జోన్ ప్రాంతాల్లో నిర్మాణాలు పెరిగితే భవిష్యత్తులో వరదల ముప్పు అధికమయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా భూగర్భ జలాల పునరుత్పత్తి దెబ్బతినడంతో పాటు సహజ నీటి ప్రవాహ మార్గాలు అడ్డంకులకు గురై వర్షాకాలంలో సమీప ప్రాంతాలు నీటమునిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో పెద్దకుంట చెరువు పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల పరిరక్షణపై ప్రభుత్వం ప్రకటిస్తున్న విధానాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.

**షోకాజ్ నోటీసులకే పరిమితమైన చర్యలా?**

పెద్దకుంట చెరువు పరిధిలో నిర్మితమైన భవనానికి సంబంధించి గతంలో అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నోటీసుల అనంతరం తదుపరి చర్యలు కనిపించకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగి ప్రస్తుతం దాదాపు పూర్తయ్యాయని వారు చెబుతున్నారు.సకాలంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే నిర్మాణదారులు పనులను పూర్తి చేసే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే భవనంలో భారీ రెస్టారెంట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయనే ప్రచారం కూడా స్థానికుల్లో చర్చకు దారితీస్తోంది.అక్రమ నిర్మాణాల నియంత్రణలో సంబంధిత శాఖలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, వివాదాస్పద నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. చెరువుల పరిరక్షణ విషయంలో జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, హైడ్రా తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!



శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

## ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

## బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే.పురాణ పురుషులుగా!రామాయ , భారత భాగవతంలో సనకసన ందనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావత ారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి. శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

## పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం సనకసనంద తీర్థంగా ప్రసిద్ధి చెందినదని తెలుస్తోంది.భక్తి భావానికి ప్రతీఇలా సనకసనందనాదుల ప్రస్తావనలు హైందవ ధర్మంలో అడుగడుగునా కనిపిస్తాయి. అన్నదమ్ముల అనుబంధానికి, భక్తితో కూడిన జ్ఞానానికి, వైరాగ్య భావనలకు, నిష్కల్మష జీవితానికీ ప్రతీకగా నిలిచే సనకసనందనాదుల గురించి ప్రతి నిత్యం స్మరించుకోవడం వలన అన్నదమ్ముల మధ్య సఖ్యత పెరుగుతుందని, సత్ప్రవర్తన, భగవద్ భక్తి వృద్ధి చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

## ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

## బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే.పురాణ పురుషులుగా!

రామాయణ, భారత భాగవతంలో సనకసనందనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావతారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి.శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం

# పవర్‌ఫుల్ కషాయం మావ.. ఉదయాన్నే తాగితే ఆ సమస్యలన్నీ మటుమాయమే..

జామ చెట్టు భారతీయ సంస్కృతిలో ఒక అమృత ఫలంగా ప్రసిద్ధి చెందింది. దీనిని సంస్కృతంలో అమృత ఫలం అని కూడా పిలుస్తారు. జామ మొక్క ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కేవలం పండ్లు మాత్రమే కాకుండా, దీని ఆకులు, బెరడు, వేర్లు కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. జామను బొటానికల్‌గా సిడియం గ్వాజావా అని అంటారు. ఇది మెర్టేసి కుటుంబానికి చెందిన వృక్షం. జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషజామ ఆకులు గా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోయం వంటి పోషకాలతో నిండిన సహజ ఔషధం ఎన్నో సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, అతిసారం (డయేరియా) తగ్గించడంలో, కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద



నిపుణులు..జామ -- ఆరోగ్యానికి చిరునామా అని చెప్పొచ్చంటున్నారు. జామ చెట్లు భారతదేశంలో ముఖ్యంగా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతాయి. ఇప్పుడు.. అన్ని ప్రాంతాల్లోనూ ఏడాది పొడవునా తక్కువ ధరకే లభిస్తున్నాయి.. జామ ఉపయోగించి.. ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..ముఖ్యంగా జామ ఆకులు విరేచనాలు, దంత నొప్పులు వంటి సమస్యలకు ఆయుర్వేదం ప్రకారం, జామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోని ఇన్ఫెక్షన్లను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. విరేచనాలను తగ్గించేందుకు ఒక పిడికెడు జామ ఆకులను 100 మిల్లీలీటర్ల నీటిలో వేసి 25 మిల్లీలీటర్ల వరకు మరిగించి కషాయం చేసుకుని తజామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోాగవచ్చు.దంత నొప్పికి కొన్ని జామ ఆకులను నమిలి, ఆ పేస్ట్‌ను నొప్పి ఉన్న పంటిపై ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లోని యాంటీ ప్లేక్ గుణాలు నోటి ఆరోగ్యానికి తోడ్పడతాయి.జామ ఆకులకి యాంటీ ప్లేక్ లక్షణాలు.. ఇది నోట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, దంతాల మీద పేరుకుపోయే ప్లేక్‌ను తగ్గిస్తుంది. దీనితో దంత నొప్పి, నోటి

# ఈరోజు శివారాధన చేస్తే కేతు గండాలు తొలగి ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయా?

నవగ్రహ దోషాలు పోగొట్టుకోవడానికి నవగ్రహాలతో పాటు శివుని కూడా ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. శివారాధనకు సోమవారంతో పాటు శనివారం కూడా విశిష్టమైనదే! అందునా ఆ శనివారం మాస శివరాత్రితో కలిసి ఉంటే అది మరీ ప్రత్యేకం. అత్యంత అరుదుగా వచ్చే శనివారం మాస శివరాత్రి రోజు చేసే శివారాధనకు ఎలాంటి ఫలితం ఉంటుంది? అసలు మాస శివరాత్రి అంటే ఏమిటి? శివుని పూజకు మాస శివరాత్రి ఎందుకంత ప్రత్యేకం? ఈ వివరాల కోసం ఈ కథనం పూర్తిగా చదవండి.





**మాస శివరాత్రి అంటే ఏమిటి?**

ప్రతినెలా ఒక మాస శివరాత్రి వస్తుంది. వ్యాస మహర్షి రచించిన శివ మహా పురాణం ప్రకారం అమావాస్య ముందు రోజు వచ్చే చతుర్దశి తిథి పరమేశ్వరుని జన్మతిథిగా చెప్తారు. అందుకే ప్రతి నెలా పరమేశ్వర ప్రీత్యర్థం మాస శివ రాత్రిని విశేషంగా జరుపుకుంటాం. తెలుగు పంచాంగం ప్రకారం ఫాల్గుణ మాసం నుంచి పుష్య మాసం వరకు ఉన్న 11 మాసాల్లో అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి రోజును మాస శివరాత్రిగా జరుపుకుంటాం. అదే మాఘ మాసంలో అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశిని మహా శివరాత్రిగా జరుపుకుంటాం. అయితే మాస శివరాత్రి జరుపుకోవాలంటే చతుర్దశి తిథి సాయంత్రం సమయంలో తప్పనిసరిగా ఉండాలి. ఈ సందర్భంగా ఈసారి మాసశివరాత్రి ఎప్పుడు వచ్చింది? ఆ రోజు శివారాధన ఎలా చేయాలి? అనే విషయాలు చూద్దాం.

**మాస శివరాత్రి ఎందుకు జరుపుకోవాలి?**

పరమశివుడు లయ కారకుడు. అంటే సృష్టిని అంతం చేసేవాడు. జ్యోతిష శాస్త్రం ప్రకారం లయానికి కారకుడు కేతువు. అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి రోజు చంద్రుడు క్షీణంగా ఉంటాడు. జ్యోతిష శాస్త్రం ప్రకారం చంద్రుడు మనః కారకుడు. అంటే ఒక మనిషి మానసికంగా సంతోషంగా ఉండాలంటే జాతకంలో చంద్ర బలం బాగుండాలి. అమావాస్య ముందు చతుర్దశి రోజు చంద్రుడు క్షీణించి ఉన్నప్పుడు కేతు ప్రభావం వ్యక్తులపై ఎక్కువగా ఉంటుంది. ముందే చెప్పుకున్నట్లు కేతువు లయం అంటే మృత్యు కారకుడు కాబట్టి చంద్రుడు బలహీనంగా ఉన్న సమయంలో మానవుల ఆరోగ్యాలపై కేతు ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

**అమావాస్యకు అనారోగ్యానికి సంబంధం ఏమిటి?**

సాధారణంగా అమావాస్యకు ముందు ఊహించని అనారోగ్య సమస్యలు ఏర్పడడం, పెను ప్రమాదాలు సంభవించడం, ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడడం వంటివి అధికంగా జరుగుతుంటాయి. అంతేకాదు చంద్ర బలం తక్కువగా ఉన్న సమయంలో కేతు ప్రభావం పెరిగి మానసికొాట్టే మాస శివరాత్రి పూజ అమావాస్య ముందు అధికంగా ఉండే కేతు గండాల నుంచి బయట పడటానికి శాస్త్రం మాస శివరాత్రి పూజకు ప్రాధాన్యాన్ని ఇచ్చింది. శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని అంటారు కదా! అల్పాయుష్కుడైన మార్కండేయుడు శివుని ఆరాధించి సంపూర్ణ ఆయుష్షును పొందిన కథ మనందరికీ తెలిసిందే! అందుకే మాస శివరాత్రి రోజు శివుని నియమ నిష్ఠలతో ఆరాధిస్తే ఎలాంటి ఆపదాలైనా తొలగిపోయి మంచి ఆరోగ్యం లభిస్తుందని శాస్త్రం చెబుతోంది.

**మాస శివరాత్రి ఎప్పుడు?**

తెలుగు పంచాంగం ప్రకారం జూన్ 13, శనివారం అధిక జ్యేష్ఠ మాసం బహుళ చతుర్దశి సందర్భంగా ఈ రోజును మాసశివరాత్రిగా జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు.

**మాసశివరాత్రి పూజకు శుభసమయం**

జూన్ 13, శనివారం సాయంత్రం 7 గంటల 9 గంటల లోపు మాసశివరాత్రి ు శుభసమయం.

**మాస శివరాత్రి పూజా విధానం**

మాస శివరాత్రి రోజు ఉదయాన్నే నిద్ర లేచి శుచియై ఇంట్లో పూజాదికాలు ముగించుకొని శివాలయానికి వెళ్లి 11 సార్లు ప్రదక్షిణలు చేయాలి. ఆ రోజంతా కేవలం నీటిని మాత్రమే తాగుతూ ఉపవాసం చేయాలి. సాయంత్రం ప్రదోష వేళలో తిరిగి స్నానం చేసి శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో, గంగా జలంతో అభిషేకం జరిపించి, అష్టోత్తర శత నామాలతో శివయ్యని అర్చించాలి. శివయ్యకు పండ్లు, కొబ్బరికాయలు, పులిహోర వంటి నైవేద్యాలు సమర్పించాలి. అనంతరం ఇంటికి వచ్చి ఉపవాసాన్ని విరమించవచ్చు.

**మాస శివరాత్రి పూజాఫలం**

ఈసారి శనివారం మాస శివరాత్రి రావడం వల్ల, మాస శివ రాత్రిని శాస్త్రోక్తంగా జరుపుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. శనిగ్రహ దోషాలు తొలగుతాయి. జాతకంలోని క్షీణ చంద్ర దోషముల తీవ్రత తగ్గుముఖం పడుతుంది. సంతానలేమి సమస్యలు నుంచి విముక్తి లతొలగిపోతాయి. రానున్న శనివారం మాస శివరాత్రి పర్వదినం రోజు మనమందరం కూడా పరమేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజిద్దాం ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

ఓం నమః శివాయముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా అసలు పురాణాలు చెప్పే నిజం ఏంటి?




హిందూ సంప్రదాయంలో పూజలకు, వ్రతాలకు ఎంత గొప్ప స్థానం ఉందో తీర్థయాత్రలకు కూడా అంతే గొప్ప స్థానముంది. తీర్థయాత్రల వల్ల పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తీర్థయాత్రలు చేయాలని పురాణాలు చెబుతున్నాయి. పురాణ పురుషులెందరో తీర్థయాత్రల వలన ముక్తి పొందారని తెలుస్తోంది. ఈ సందర్భంగా తీర్థయాత్రలు ఎందుకు చేయాలి? తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా? అనే ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## తీర్థయాత్రలు ఎవరు చేయాలి?

సాధారణంగా క్షేత్ర దర్శనం అనేది వయసుమళ్లిన వాళ్లు మాత్రమే చేయాలని అనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్య తీర్థాలు వయసులో ఉండగానే దర్శించాలి. ఆ జ్ఞాపకాలు పంచే అనుభూతిని వయసుమళ్లిన తరువాత అనుభవించాలి. వయసు మళ్లిన తరువాత కావాల్సినంత సమయం ఉంటుంది కానీ శరీరం సహకరించకపోవచ్చు. ఒంట్లో సత్తువ ఉన్నప్పుడు దివ్య క్షేత్రాలు దర్శిస్తూ పుణ్యం సంపాదించుకోవాలి.

## తీర్థయాత్రలు ఆవశ్యకత

సర్వాంతర్యామి అయిన భగవంతుని వెదుక్కుంటూ అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనుకునేవారు లేకపోలేదు. దేవుడు అడుగడుగునా వున్నాడు నిజమే కానీ పుణ్య క్షేత్రాలకు స్థల మహాత్మ్యం ఉంటుంది. దేవతలు, ఋషులు, మహా పురుషుల పాద ధూళితో ఆ ప్రదేశాలు మరింత పవిత్రమమై ఉంటాయి. అక్కడి నీరు ఎన్నో ఔషధ గుణాలు సంతరించుకుని ఉంటుంది. అందుకే పుణ్యక్షేత్రాల సందర్శనకు భారతీయ సంప్రదాయం పెద్ద పీట వేసింది.

## పురాణ పురుషులు చేసిన తీర్థయాత్రలు

వనవాసం సమయంలో పాండవులు శ్రీకృష్ణుని ఆదేశం మేరకు అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించినట్లుగా మహా భారతంలో వివరించి ఉంది. అలాగే పరశురాముడు, ఇతర పురాణ పురుషులు, మహర్షులు ఎందరో తీర్థయాత్రలు చేసి ముక్తిని పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు కూడా రావణ సంహారం తరువాత బ్రహ్మహత్యా దోషం పోగొట్టుకోవడానికి అనేక తీర్థయాత్రలు చేసినట్లుగా తెలుస్తోంది. సాక్షాత్తు పరమశివుడే బ్రహ్మ శిరస్సు ఖండించిన పాపాన్ని పోగొట్టుకోవడానికి బ్రహ్మ కపాలం చేత ధరించి అనేక పుణ్యక్షేత్రాలు దర్శించినట్లుగా శివపురాణంలో వివరించి ఉంది. మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధానికి ముందు బలరాముడు కూడా తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా వివరించి ఉంది.

## చరిత్ర చెప్పిన సత్యం

ఇలా మన పురాణాలు, ఇతిహాసాల్లో తీర్థయాత్రలు చేస్తూ మోక్షాన్ని పొందిన వారు అనేకమంది కనిపిస్తారు. రామాయణంలో అంధులైన తన తల్లిదండ్రులను కావడిలో మోసుకుని వెళ్తూ తీర్థయాత్రలు చేయించిన శ్రవణ కుమారుని కథ మనందరికీ తెలిసిందే! అలాగే మనుచరిత్రలో సిద్ధుడు తీర్థయాత్రలు చేసి కేదారేశుని, హింగులాంబిక దేవిని దర్శించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇలా తీర్థయాత్రలతో ముక్తి పొందిన వారి గురించి మన పురాణేతిహాసాలు వివరిస్తున్నాయి.

## పుణ్యం - పురుషార్థం

ఆధ్యాత్మిక చింతన పెంచే తీర్థయాత్రలు పుణ్యపురుషార్థాల సాధనకు సోపానాలు. యాత్రల ద్వారా పుణ్యం లభిస్తుందన్న విషయం తెలిసిందే! అయితే పురుషార్థం అంటే ఏమిటి? వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, ఆ ప్రాంతాల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలుగుతుంది. అంతేకాదు తీర్థయాత్రలు చేసే సమయంలో ఇతర యాత్రికులతో కలిసిమెలిసి ఉండడం వలన సామాజిక సంబంధాలు కూడా మెరుగు పడతాయి. దీనినే పురుషార్థం అంటారు.

## పఠనం, శ్రవణం కూడా మోక్ష కారకము!

తీర్థక్షేత్రాలను దర్శించడం మాత్రమే కాదు వాటి గురించిన విశేషాలు చదవడం, ఇతరులకు ఆ వివరాలు వివరించి చెప్పడం, ఇతరుల ద్వారా క్షేత్ర మహత్యాన్ని వినడం వంటివి కూడా మోక్ష కారకలే అని శాస్త్రం చెబుతోంది.

## దర్శనీయ స్థలాలు

ఇక మన దేశంలో తీర్థయాత్రలు గా భావించే పుణ్య ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అలాంటి దర్శనీయ స్థలాల్లో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, పంచారామాలు, చార్ ధామ్, పంచభూత క్షేత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు సప్త మోక్ష ధామాలుగా ప్రసిద్ధి చెందిన అయోధ్య, మథుర, కంచి, మాయ, అవంతి, కాశీ, ద్వారకా అనే సప్త మోక్ష క్షేత్రాలను తప్పకుండా దర్శించాలని అంటారు.

## తీర్థయాత్రల్లో ఎలా మెలగాలి?

పుణ్యం కోసం చేసే తీర్థయాత్రలలో ఎలా నడుచుకోవాలో మన ధర్మశాస్త్రం చెప్పింది. తీర్థయాత్రలు చేసే సమయంలో అసూయ, ద్వేషం, అసత్యం అనే దుర్గుణాలను విడిచి పెట్టాలి. శక్తికొద్దీ దానధర్మాలు లభిస్తాయి. అదే ముక్తిమార్గం.

## శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. న్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## 4వ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్

## (15 జూన్ "ప్రపంచ పవన దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున "ప్రపంచ పవన దినం" లేదా "వరల్డ్/గ్లోబల్ విండ్ డే" నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత 2వ ప్రధానమైన వనరుగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. ప్రపంచ పవన దినోత్సవం-2026 ఇతివృత్తంగా "పవన శక్తి: ఆశయం నుంచి వేగవంతమైన ప్రగతి ఆచరణ వైపు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడానికి కృషి చేయడం జరుగుతోంది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి టర్బైన్‌లను వినియోగిస్తారు. ఈ టర్బైన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది.

**పవనశక్తిలో ప్రథమ స్థానం తమిళనాడు:**

ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్‌లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్లకు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసికంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి.

**ప్రపంచ పవన దినం లక్ష్యాలు:**

ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశక్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చేయడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగులు నింపడం, పరిశ్రమల్లో యంత్రాలు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. గుట్టలు, కొండలు, పర్వతాలు, సముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్ట వచ్చని గమనించాలి. పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచు కోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటె నెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రేజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037**

## చైనాను వెంటాడుతున్న జనాభా సంక్షోభం

ప్రస్తుతం చైనా జనాభా 1.413 బిలియన్లతో భారత్ (1.48 బిలియన్లు) తర్వాత 2వ అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలుస్తున్నది. నేటి జనాభా మార్పుల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే రానున్న రోజుల్లో చైనా పతనం తథ్యం అనిపిస్తోంది. ప్రస్తుతం చైనాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, ఉత్పాదకతకు మూలాధారమైన యువత సంఖ్య తగ్గడం వేగంగా జరుగుతోంది. దీనికి తోడుగా అత్యంత ప్రమాదకరమైన మరో జనాభాకు సంబంధించిన అంశం చైనాను నిద్ర పోనివ్వడం లేదు. నేటి డిజిటల్ ఏఐ యుగంలో చైనాలో మహిళల జనాభా తగ్గడం గమనిస్తున్నారు. మళ్లీ జనాభా కోలుకునే స్థాయికి రావడానికి కావలసినంత మహిళల జనాభా కనిపించడంతో లేదు. ఐరోపా, జపాన్‌లో జనాభా ఒకే సారి కాకుండా క్రమంగా, నెమ్మదిగా తగ్గడం జరిగింది. మహిళల సంఖ్య తగ్గడంతో చైనాలో జనాభా ప్రతికూల మార్పులు వేగంగా జరుగుతున్నాయి. రానున్న భవిష్యత్తులో చైనాలో జనాభా మళ్లీ పెరగడం అసాధ్యంగా తోస్తున్నది. ఈ ప్రతికూల జనాభా మార్పులతో చైనాలో వినియోగదారులు తగ్గడం, మార్కెట్ కుచించు కుపోవడంతో చైనా ప్రగతి కుంటుపడే ప్రమాదం ఏర్పడుతున్నది.

**ఒకటికి పడిపోయిన చైనా 'మొత్తం సంతానోత్పత్తి రేటు':**

1980-2016 మధ్య కాలంలో చైనా నిర్బంధంగా అమలు పరిచిన "ఏక సంతాన విధానం (వన్ చైల్డ్ పాలసీ)" కారణంగా స్త్రీ పురుష నిష్పత్తి భారీగా పడిపోయింది. ఒకే కొడుకులను మాత్రమే కనాలనే చైనా దంపతులు ఆడ బిడ్డల్ని కడుపులోనే అబార్షన్ రూపంలో హత్య చేయడం కొనసాగింది. 2016 తర్వాత చైనాలో "ద్వి సంతాన విధానం" అమలులోకి వచ్చింది. 2021లో చైనా "ముగ్గురు పిల్లల విధానం" ప్రవేశపెట్టబడింది. ఎక్కువ పని గంటలు, జీవనశైలి మార్పులు, పట్టణీకరణ ప్రభావం, అధిక జీవన వ్యయం, మారుతున్న సామాజిక నియమాలు, తక్కువ వేతనాలు ఉండడంతో చైనాలో దంపతులు పిల్లల్ని కనడానికి జంకుతున్నారు. 2022 నుంచి చైనా జనాభా క్షీణించడం మొదలైంది. నేటి చైనా జనాభా 141 కోట్ల నుంచి 2100 నాటికి 63కోట్లకు పడిపోవచ్చని హెచ్చరిస్తున్నారు. 1970లో మొత్తం సంతానోత్పత్తి రేటు 5.81 ఉండగా, 1979లో 2.75 వరకు పడిపోయింది. 2020 నాటికి ఇది 1.18, ప్రస్తుతం దాదాపు ఒకటి కన్న తక్కువగా నమోదు అవుతోంది. చైనా జనాభా సగటు వయస్సు 40.6 ఏండ్లు దాటింది. భారత జనాభా సగటు వయస్సు 29.2 ఏండ్లుగా నమోదు అవుతున్నది. 2040 నాటికి వృద్ధులు దాదాపు 28 మిలియన్లకు, 2050 నాటికి జనాభాలో 30శాతానికి చేరవచ్చు.నేడు చైనాలో జననాల రేటు తగ్గడం, వృద్ధుల జనాభా వేగంగా పెరగడం, శ్రామికశక్తి కుచించుకు పోవడం వల్ల ఆ దేశ ఆర్థిక సామా జిక ప్రగతి ప్రమాదంలో పడుతున్నది. నేడు చైనాలో సంతానోత్పత్తి రేటు ప్రమాదకరమైన ఒకటికి పడిపోయింది. యువశక్తి తగ్గడం వల్ల శ్రామిక శక్తి పలుచబడుతోంది. వృద్ధుల జనాభా పెరగడంతో వారిపోషణ మహాభారమై పోతూ, వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి.

**చైనా జనాభాకు సంబంధించిన '4-2-1 నియమం':**

చైనా జనాభా మార్పుల వివరణకు "4-2-1 నియమం" ప్రతిపాదించబడింది. ఒక బిడ్డకు అమ్మనాన్న రూపంలో ఇద్దరు, నలుగురు పెద్దల(తాతలు-అమ్మమ్మ/నాన్నమ్మ) రూపంలో నలుగురు ఒక కుటుంబంగా ఉంటు న్నారు. ఒక యువకుడు తన తల్లితండ్రులు ఇద్దరు, నలుగురు పెద్దలు లేదా వృద్ధులు (తాత బామ్మలు) ఒకే గొడుగు కింద ఉండవలసి వస్తున్నది. నేడు చైనాలో కేవలం 36 శాతం జనాభా మాత్రమే 20నుంచి 59ఏండ్ల వయస్సు లోపు ఉన్నారు. ఇదే జనాభా భారత్‌లో దాదాపు 60 శాతం వరకు ఉండడం విశేషం. ఈ జనాభా పడిపోవడంతో పారిశ్రామిక, తయారీ రంగ ప్రగతి రథం కదలడానికి మొరాయి స్తున్నది. సమీప భవిష్యత్తులో వినియోగదారులు తగ్గిపోయి ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరికలు వింటున్నాం. ఒకప్పుడు అత్యధిక ఆర్థిక వృద్ధిని నమోదు చేస్తూ చైనా అగ్ర భాగాన ఉండేది. నేడు జరుగుతున్న అవాంఛనీయ జనాభా మార్పులతో ఆర్థిక అభివృద్ధి ప్రమాద కరమైన పతన అంచున నిలబడింది. సంతానోత్పత్తి తగ్గడం, వృద్ధుల సంఖ్య పెరగడం, శ్రామిక శక్తి పలుచబడడం, మహిళల జనాభా కుచించుకు పోవడంతో చైనా పలు సవాళ్లను ఎదుర్కొంటు న్నది. నిర్మాణాత్మక అసమర్థతలు, స్థిరాస్తి సంక్షోభాలు, క్షీణిస్తున్న ఎగుమతులు చైనా ప్రగతికి ఆటంకాలుగా నిలుస్తున్నాయి. ఈ ప్రమాదకరమైన జనాభా ప్రతికూల మార్పులను ఆకళింపు చేసుకొని చైనా సరైన చర్యలకు పూనుకోని యెడల రానున్న రోజుల్లో చైనా అభివృద్ధి పతనం కాక తప్పదని తెలుసుకోవాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

## కుండబద్దలు

మనం సంపాదించిన ధనం..
మనతో రాదని మనందరికీ తెలుసు
కాని ప్రాణం పోయే ఆఖరు క్షణం దాకా..
డబ్బు లేక బతకలేని దుస్థితిలో ఉన్నాం !

నా భుజంపై వాలి కన్నీరు పెట్టినోళ్లు..
నా అత్యంత ఆత్మీయులని తెలుసుకున్నా
ఒకరి కన్నీటిని తుడిచే అవకాశం..
నాకు రావడం అదృష్టంగా భావించా !

నిజాన్ని కుండబద్దలు కొట్టినోళ్లను..
నేటి పౌర సమాజం ఇష్టపడదు
అందరిలో లోపాల పుట్టలు ఉన్నాయి
వాటి గుట్టు విప్పినోడే జీవితకాల శత్రువు !

నీటి పడితే చనిపోకుండా ఉండటానికి..
తీవ్ర అలల్ని దాటడానికి ఈదడం నేర్చుకో..
కష్టనష్టాల కన్నీటి కడలిని దాటడానికి..
సమస్యల భవసాగరం దాటడం నేర్చుకో !

మాటలు మహా శక్తివంతమైనవి
విరిగిన మనసుల్ని అతికిస్తాయి
వజ్ర గుండెను ముక్కలు చేస్తాయి
నోటి మాటపై నియంత్రణ పెంచుకో !

మధుపాళీ
9949700037

## 1969 తెలంగాణ ఉద్యమకారుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్, జూన్ 14 :** 1969 తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఆదివారం కరీంనగర్‌లో రాష్ట్ర అధ్యక్షుడు చక్రపాణి రామరాజు, జిల్లా అధ్యక్షుడు తాటె మనోహర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మోసం అండయ్యను ఎన్నుకోగా, గౌరవ సలహాదారులుగా తాటె మనోహర్, డా. డి. విద్యాసాగర్‌లను నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా కత్తురోజు రాజమణి, జనరల్ సెక్రటరీగా కంకటి కనుకయ్య, కోశాధికారిగా సిరికొండ వెంకటేశంలు ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా ఎస్. సంపత్ కుమార్, ఊర్ల అంజలిలను ఎంపిక చేశారు. జాయింట్ సెక్రటరీలుగా చిందు మల్లయ్య, వంగల గణపతిరెడ్డిలను నియమించగా, జిల్లా ఆర్గనైజర్‌గా జి. కిషన్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యుడిగా గుజ్జేటి లక్ష్మయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమం, తెలంగాణ ఉద్యమ



జై తెలంగాణ! 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం జై తెలంగాణ!
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్
(ర.నెం.167/2015)

| అధ్యక్షులు | సీనియర్ ఉపాధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|
| చక్రపాణి రామరాజు సెల్: 9000003598 | వనం చంద్రమౌళి సెల్: 944023172 | మారం సంతోష్‌రెడ్డి సెల్: 9705302737 | యెళ్ల చంద్రారెడ్డి సెల్: 9966614439 |

తేది: 14-6-2026

స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం, ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. నూతన కమిటీ సభ్యులు సంస్థ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

## లోభి నిది



అనగనగా ఒక ఊరిలో ఒక పెద్దాయన ఉండేవారు. ఆయిన చాలా లోభి. అంటే యెంత పీనాసితనం అంటే ఒక్క పైసా కూడా చేతిలోంచి జార నిచ్చే వాడు కాదు. ఇంట్లో కుటుంబ సభ్యులను కూడా ఖర్చు పెట్ట నిచ్చే వాడు కాదు. పైసా పైసా కూడ పెట్టి, ధనమంతా పోగు చేసుకుని కొన్ని బంగారు నాణాలు కొనుక్కున్నాడు. అవి లెక్క పెట్టుకోవడం ఒక సరదా. ఆ నాణాలన్నీ ఒక సంచిలో వేసి, ఇంటి వెనుక ఒక చెట్టు కింద గొయ్యి తీసి, ఆ సంచీ అందులో కప్పెట్టాడు. అప్పుడప్పుడు గొయ్యి తీసి, సంచీ చూసుకుని, నాణాలు లెక్క పెట్టుకుని, మళ్ళీ కప్పెట్టేస్తూ ఉండేవాడు. ఎప్పుడైనా కొంత డబ్బు పోగైతే ఇంకో నాణం కొని నిధిలో కలుపుతూ ఉండేవాడు. ఇలా కొంత కాలం బాగానే గడిచింది. కాని ఒక రోజు ఇలాగే సంచీ తీసి నాణాలు లెక్క పెట్టుకుంటుంటే ఒక దొంగ చూసాడు. ఇంకేముంది? రాత్రికి రాత్రి వచ్చి, గొయ్యి తీసి, సంచీ దోచేసాడు. మొన్నాడు పెద్దాయన అలవాటు ప్రకారం సంచీ కోసం తవ్వితే అది అక్కడ లేదు! భోరు భోరు మని ఏడిచాడు. కానీ ఇప్పుడు నెత్తీ నోరు బాదుకుని ఏమి లాభం. పోయిన ధనం తిరిగి రాదు కదా ఆశాభంగమైన పెద్దాయన ఊరిలో ఒక స్వామీజీ దగ్గిరకి వెళ్లి జరిగినది చెప్పాడు. నిధి మళ్ళీ దక్కే మార్గం అడిగాడు. స్వామీజీ, "బంగారం తీసుకెళ్ళి గోతిలో ఎందుకు పెట్టుకున్నావు? ఇంట్లో పెట్టుకుంటే అవసారినికి ఖర్చు పెట్టుకునే వాడివి కదా?" అని అడిగారు.

## రామకృష్ణ కాలనీ, మల్లాపూర్‌లలో ఘనంగా "స్వచ్ఛ పాఠశాల"





**తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలంలో మల్లాపూర్, రామకృష్ణ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులు "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించారు.. ఈకార్యక్రమానికి బీజేపీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ముఖ్య అతిథిగాహాజరయ్యారు.పాఠశాల ఆవరణలను శుభ్రం చేసే ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రామకృష్ణ కాలనీ, మల్లాపూర్ పాఠశాలలలోని చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను సుందరంగా స్థానిక బిజెపి శ్రేణులు శ్రమదానం చేయడం జరిగిందని తెలిపారు. ఇల్లుతో సమానంగా పాఠశాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంఏర్పడుతుందన్నారు.విద్యార్థులకు చిన్నతనం నుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వల్ల వారు ఆరోగ్యకరమైన పౌరులుగా ఎదుగుతారని, విద్యాసంస్థల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ప్రజలు, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## PM కన్వెన్షన్‌లో BLA-2 సభ్యుల శిక్షణా కార్యక్రమం విజయవంతం



■ **SIR పై అవగాహన -బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం - వైద్యుల అంజన్ కుమార్**



**కరీంనగర్ :** ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారి అధ్యక్షతన నగరంలోని సీతారాంపూర్‌లోని PM కన్వెన్షన్‌లో కరీంనగర్ కార్పొరేషన్/అసెంబ్లీ నియోజకవర్గ BLA-2 సభ్యుల శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ నమిండ్ల శ్రీనివాస్ గారు, డీసీసీ అధ్యక్షులు మరియు చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం గారు, సుడా చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ సత్తు మల్లేశం గారు, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ఆకుల నర్సయ్య గారు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ కర్ర రాజశేఖర్ గారు, మాజీ శాసన సభ్యులు శ్రీ ఆరేపల్లి మోహన్ గారు, స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్లు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ **"SIR ద్వారా గత కొన్ని రోజులుగా దేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఏ విధంగా ఓటర్ల తొలగింపు జరుగుతోందో మనం స్పష్టంగా గమనించాలి. పశ్చిమ బెంగాల్‌లో, బీహార్‌లో ప్రతిపక్షాల ఓటమికి కారణం ఈ SIR - ఓటర్ల తొలగింపు కార్యక్రమమే. ఈ విధానం ద్వారానే దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం గెలుపొందింది. కాబట్టి BLA-2 సభ్యులు సైనికుల్లా బాధ్యత తీసుకొని, లౌకికవాద ఓటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ శిక్షణ ద్వారా ఆ విషయాన్ని గుర్తించాలి"** అని పిలుపునిచ్చారు. అదేవిధంగా నాయకులు BLA-2 సభ్యుల బాధ్యతలు, ఓటరు జాబితాల నిర్వహణ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై కార్యకర్తలకు సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, BLA-2 సభ్యులు పెద్ద ఎత్తున హాజరై శిక్షణ పొందారు.

## నోరు జారిన మాటలు



చాలా సంవత్సరాల క్రితం ఒక ఊరిలో చారుమతి అనబడే ఒక అమ్మాయి వుండేది. ఆ అమ్మాయి రోజంతా గాలి కబుర్లు చెప్పుకుంటూ గడిపేసేది. తను ఇక్కడ మాట అక్కడా, అక్కడి మాట ఇక్కడా చెబుతూ వుంటే చూశి వాళ్ళ అమ్మ చాలా బాధ పడేది. ఇలా గాలి కబుర్లు చెప్పడం తప్పని అమ్మ యెంత చెప్పినా చారుమతి మట్టుకు పట్టించుకునేది కాదు. ఒక రోజు ఆ ఊరికి తీర్థ యాత్రలు చేస్తూ ఒక సాధువు వచ్చాడు. ప్రసంగంకు వెళ్ళిన అమ్మ తన బాధ సాధువుకు చెప్పుకుంది. చారుమతికి తన తప్పు అర్ధమయ్యేలా చెప్పమని ఆ సాధువును కోరుకుంది. ఆ సాధువు మన్నాడు చారుమతిని తన దెగ్గరికి తీసుకు రమ్మని చెప్పాడు. మన్నాడు పొద్దున్నే అమ్మ చారుమతిని ఆ సాధువు దెగ్గిరకు తీసుకుని వెళ్ళింది. ఆ సాధువు చారుమతికి ఒక కోడిని చూపించి రోజంతా ఆ కోడి ఈకలు తీసి వూరు మొత్తం జల్లమని చెప్పాడు. "ఇంతేనా?" అనుకుంటూ అమ్మ చారుమతిని కోడి ఈకలతో వూరంతా చుట్టుకుని రమ్మంది. చారుమతి సంతోషంగా ఊరంతా తిరుగుతూ కనిపించిన వారందరికి కబుర్లు చెపుతూ ఇక్కదో ఈక, అకాడో ఈక విసిరేసింది. సాయంత్రం సూర్యోస్తమం అవుతుంటే అమ్మ, చారుమతి మళ్ళీ ఆ సధువుదెగ్గిరకు చేరారు. ఈ రాత్రి నిద్రపోయి మళ్ళి తెల్లవారగానె ఇద్దరినీ రమ్మన్నాడు ఈ ఈ రాత్రి నిద్రపోయి మళ్ళి రాత్రి నిద్రపోయి మళ్ళి తెల్లవారగానె ఇద్దరినీ రమ్మన్నాడు సధువు. మొన్నాడు పొద్దున్నే సాధువు, "నిన్న రోజంతా విసిరేసిన కోడి ఈకలు వెతికి తీసుకు రా అమ్మా" అని చారుమతితో అన్నాడు. వెంటనే చారుమతి ఊరంత వెతకడం మొదలెట్టింది. సాయంత్రం దాక ఊరిలో ప్రతి అంగుళం వెతికినా ఒక్క ఈక కూడా కనిపించలేదు. దిగాలుగా చారుమతి సూర్యోస్తమమయ్యె సమయానికి ఆ సధువు దెగ్గిరికి వెళ్ళి, "స్వామి, నన్ను క్షమించండి. నాకు ఒక్క ఈక కూడ దొరకలేదు" అని తల దించుకుని చెప్పింది. అప్పుడు సాధువు తనకు, "చూశావా, మన మాటలు కూడా ఆ ఈకలు లాంటివే. ఒక్క సారి మన నోరు జారితే ఆ మాటలను మనం యెన్నటికి తిరిగి తీసుకోలేము." అని చెప్పాడు. ఆ రోజు నుంచి చారుమతి గాలి కబుర్లు చెపుతూ ఇతర్లని, తన అమ్మని, ఇబ్బందిపెట్టడం మానేసింది.

# రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు...

- కేంద్ర, రాష్ట్రాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం
- గత ప్రభుత్వ మూర్ఖత్వంవల్ల తెలంగాణ నష్టపోయింది
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకరిస్తున్నందునే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి
- గ్రామాల నుండి మండలాలు, నియోజకవర్గాలకు కనెక్ట్ చేసేలా రోడ్లను నిర్మిస్తున్నాం
- 7 ఏళ్లలో రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చా
- రోడ్ల కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్ ను అభివృద్ధి చేస్తున్నా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- ప్రభుత్వ విప్‌తో కలిసి వేములవాడ సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి





**రాజన్న సిరిసిల్ల జిల్లా :** "రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం. గత ప్రభుత్వ మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన నిధులొస్తున్నాయి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గత ఏడేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని చెప్పారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బొల్లారం గ్రామానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్‌తో కలిసి వేమలవాడ – సిరికొండ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బొల్లారం నుండి సిరికొండ వరకు రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదిశ్రీనివాస్, బీజేపీ నేతలు ప్రతాప రామక్రిష్ణ, చెన్నమనేని వికాస్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... అభివృద్ది పనుల్లో భాగంగా సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ నుండి సిరికొండ వరకు దాదాపు 18.21 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ, బలోపేతం చేసే పనులకు ఈరోజు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో కలిసి శంకు స్థాపన చేయడం సంతోషంగా ఉంది. కేంద్రం CRIF (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) కింద ఈ పనులకు 23 కోట్లు మంజూరు చేసింది. ఒప్పందం ప్రకారం... 6 నెలల్లో ఈ పనులను పూర్తి చేయాలని గడువు విధించడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా రహదారి విస్తరణ, బలోపేతం తోపాటు మధ్యమధ్యలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణం, పైప్ కల్వర్టుల నిర్మాణం, గ్రామాల పరిధిలో సీసీ డ్రైన్ల ఏర్పాటు,రోడ్డు భద్రతా చర్యలకు సంబంధించిన పనులు కూడా చేపట్టాల్సి ఉంది. మామిడిపల్లి, బావుసాయిపేట, రామన్నపల్లి, గోవిందరావు పేట తండా గ్రామాలతోపాటు ఈ రోడ్డు నుండి వెళ్లే ప్రయాణీకులకు, వాహనదారులకు ఎంతో సమయం ఆదా అవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత గెలిపించిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నాం. గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 22 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసమే 10 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం. అందులో భాగంగా మేడిపల్లి గోవిందారం, మల్యాల నుండి కాచారం రోడ్ల విస్తరణ పనులకు 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి విస్తరించాం. కేవలం జాతీయ రహదారుల విస్తరణ కోసమే 5 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చినం. దీంతోపాటు CRIF (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్), జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి మిగిలిన నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో ఎంపీగా పనిచేసిన ఏ నాయకుడు కూడా ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చిన దాఖలాలు లేవు. మీకు తెలుసు... ఇటీవల చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి గోపాల్ రావు మీదుగా మల్యాల వరకు 50 కోట్ల రూపాయల వ్యయంతో 35 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించే పనులను ప్రారంభించుకున్నం. మొత్తం 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ రోడ్డును విస్తరించబోతున్నాం. జాతీయ రహదారుల విషయానికొస్తే... 2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే, 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి-సిద్దిపేట నేషనల్ హైవే పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. కరీంనగర్, జగిత్యాల ప్రజల చిరకాల వాంఛ గా ఉన్న కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు కూడా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 2వేల 3కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఈ విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూర్తిగా సహకరిస్తున్నారు. ఢిల్లీకి వచ్చి కేంద్ర మంత్రిని కూడా కలిశాం. అతి త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టబోతున్నాం. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా సహకరిస్తున్నారు. నేను మళ్లీ చెబుతున్నా.... రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యం.రాష్ట్రం ప్రతిపాదనలు పంపితేనే కేంద్రం నిధులిస్తుంది. గత ప్రభుత్వానికి సోయి లేకపోవడంవల్ల, మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయి. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన నిధులిస్తోంది. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత నా ధ్యాస, శ్వాస అంతా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా. గ్రామగ్రామాన, గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తా. రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపు కుంటూ పార్లమెంట్ అభివృద్ధికి క్రుషి చేస్తా. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదాం... వేములవాడ, సిరిసిల్లసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం. కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుతున్నా...

# జర్నలిస్టులకు వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇస్తాం -సీఎం రేవంత్ రెడ్డి



**తిమ్మాపూర్:** జర్నలిస్టులకు సొసైటీల పేరుతో కాకుండా ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో శనివారం జర్నలిస్టులతో జరిగిన భేటీలో సీఎం మాట్లాడుతూ, "జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే సంకల్పంతోనే కేబినెట్ సబ్ కమిటీ వేశాం.మీకు ఎలాంటి సమస్య ఉన్నా మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకురండి. సబ్ కమిటీ ఒకే చోట కూర్చొని సిఫార్సులు తీసుకువస్తే, మీరు సిఫార్సులు తీసుకువస్తే, మీరు టీ తాగే లోపే మినిట్స్ రాసి కేబినెట్‌లో ఆమోదిస్తాం" అని చెప్పారు. వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇచ్చే విధానం వల్ల భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు రాకుండా ఉంటాయని సీఎం వివరించారు. "సొసైటీలపై పిటిషన్ వేయడం సాధ్యమే, కానీ ఒక్కొక్కరి పేరు మీద ఇస్తే ఎవరూ పిటిషన్ వేయలేరు. ఒక్కొక్కరి పేరు మీదే వేయాల్సి వస్తుంది. అది ఆచరణ సాధ్యం కాదు. భవిష్యత్తులో ఈ ఇళ్ల స్థలాలపై ఎలాంటి వివాదాలు రాకూడదన్నదే మా ఉద్దేశం"అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఒక రాజు, యేడుగురు కొడుకులు

అనగనగా ఒక ఊరికి ఒక రాజు గారు వుండేవారు, ఆయనకి ఏడుగురు కొడుకులు ఉండీవారు. ఒక రోజు ఆ యేడుగురు కొడుకులు చాపలు పట్టడానికి వెళ్ళారు. యేడు చేపలు తెచ్చారు. ఆ తెచ్చిన చేపలిని యెండబెట్టారు. సాయంత్రానికి ఆరు చేపలు యెండాయి కాని, యేడొ చాప యెండలేదు. ఆ చేపను పట్టిన రజకుమారుడు చేపని "చేప చేప ఎందుకు యెండలెదు" అని అడిగాడు. ఆ చేప "గడ్డిమెటు అడ్డమొచ్చింది" అని బదులు చెప్పింది. ఆ రాజకుమారుడు వెళ్ళి గడ్డిమేటుని "నా చేప యెండకుండా యెందుకు అడ్డం వచ్చావు?" అని అడిగాడు. గడ్డిమెటు అందీ "ఈ రోజు ఆవు నన్ను మేయడానికి రాలెదు" అని. రాజకుమరుడు వెంటనే ఆవు దెగ్గరికి వెళ్ళి, "ఈ రోజు నువ్వు గడ్డి యెందుకు మెయలేదు?" అని అడిగాడు. "నన్ను ఈ రోజు పాలేరాడు తీసుకెళ్ళలెదూ" అని చెప్పింది. రాజకుమరుడు పాలేరాడిని అడిగాడు "యెందుకు ఈ రోజు ఆవుని గడ్డి మేయడానికి తీసుకుని వెళ్ళలేదు" అప్పుదు పాలెరాడు ఇల అన్నదు, "అమ్మ నాకు అన్నం పెట్టలేదు" అని. అమ్మ ని అడిగితే అమ్మ అందీ "ఆక్కడ పాప యెడుస్తొంది" రాజకుమారుడు పాపని "పాప, పాప, యెందుకు యేడుస్తున్నావూ" అని అడిగితే, పాప "నన్ను చీమ కుట్టింది" అని గుక్కలు పెడుతూ చెప్పింది. రాజకుమారుడు పట్టువదలని విక్రమార్కుడు లాగ చీమ ని కూడ అడిగాడు "చీమ చీమ పాపని యెందుకు కుట్టావూ" ఆప్పుదు చీమ అంది "నా పుట్టలో వేలు పెడితె నేను కుట్టనా" అని... చిన్నప్పుడు మా అమ్మమ్మ మాకు ఈ కథ చెప్పేది. చాల కాలం ఇదొక మాములు కథ అనుకున్నను. పెద్దయ్యక మా పిల్లలకు ఈ కథ చెపుతున్నప్పుడు అర్ధం అయ్యింది. ఒకొక్క సారి చాల చిన్న చిన్న సంఘటనలకు పెద్ద పెద్ద ఫలితాలు ఉంటాయని. చిన్న పాపను చీమ కుడితే ఆ రోజు రాజకుమారుడికి రాత్రి భోజనంలో యెండు చాప లేదు. ఇది ఏంగ్లిష్ లో కూడ ఒక కవిత రూపంలో మనం వినే వుంటాము:

# దీపావళి పోటీ



అనగనగా ఒక ఊరికి ఒక రాజుగారు వుండేవారు. ఆయనికి చుట్టు పక్కల అన్ని రాజ్యాల్లో తన రాజ్యం గొప్పదిగా గుర్తించపడాలని చాలా తాపత్రయం వుండేది. ఒక సంవత్సరం దీపావళి పండుగ దెగ్గిర పడుతుంటే రాజుగారికి ఓ ఆలోచన వచ్చింది. అన్ని రాజ్యాలకన్న ఆయన రాజ్యం లో పండుగ బాగా జరిగింది అనిపించుకోవాలని ఒక పోటీ ప్రకటించారు. రాజ్యంలో అందరికన్న బాగ దీపాలు పెట్టిన వారికి రాజుగారు స్వయంగా బహుమానం ఇస్తారని రాజ్యమంతా ఢిండోరా వెయ్యించారు. రాజ్యంలో ప్రజలంతా కూడా పోటీలో ఉత్సాహంగా పాలుకున్నారు. ఒకరినిమించి ఒకరు ఇంటికి దీపాలు పెట్టుకుని అలంకరించుకున్నారు. దీపావళి రోజు సాయంత్రం రాజుగారు తన పరిచారకులతో రాజ్యాన్ని పరియటించారు. యెన్నో అద్భుతమైన ఇళ్ళను చూసి చాల సంతోషించారు. ఊరి అంచులలో మట్టుకు ఒక ఇల్లు చీకటిగా కనిపించింది. రాజుగారు ఆ ఇంటిని చూశి, "ఆ ఇంట్లో యెవరుంటారు? యెందుకు వాళ్ళు ఇల్లు అలంకరించుకోలేదు?" అంటూ ఆ ఇంటి వైపుకు అడుగులు వేశారు. ఇంటి దెగ్గిరకు వెళ్ళి చూస్తే ఇంటి బయిట రహదారి లో ఒక చిన్న దీపం వెలుగుతోంది. ఆ దీపం వెలుగులో రహదారిలో ఒక గొయ్యి కనిపించింది. ఇంటి అరుగు మీద ఒక అవ్వ కూర్చుని ఆ దీపం ఆరిపోకుండా అందులో నూనె పోస్తోంది. ఇది చూశిన రాజుగారు, "అవ్వ, నువ్వు ఇక్కడ యెమి చేస్తున్నావు? మీ ఇంటికి దీపలు యెందుకు పెట్టలేదు?" అని అడిగారు. "నా దెగ్గిర రోజు ఒక్క దీపం పెట్టే అంత దబ్బే వుంది. రహదారి మీద ప్రయాణం చేసే బాటసారులు ఈ గొయ్యి కనిపించకపోతే ఇందులో పడిపోతారు. అందుకే దీపం నా ఇంటిలో పెట్టుకోకుండా నేను రోజు వచ్చి ఇక్కడ దీపం పెడతాను" అని చెప్పింది. జవాబువిన్న రాజుగారు చాల ఆశ్చర్యపోయారు. ఊళ్ళో అందరూ వారి ఇళ్ళని దీపలతో అలంకరించికుంటే అవ్వ మట్టుకు బాటసారులకు దారి చూపించటంకోసం దీపం పెట్టిందని, రాజ్యంలో అందరికన్న బాగ దీపాలు పెట్టినది ఆ అవ్వేనని ప్రకటించి, బహుమానం కూడా ఆ అవ్వకి ఇచ్చారు. మొన్నాడే రాజుగారి ఆదేశంపై పనివాళ్ళు వచ్చి రహదారిలో వున్న గోతిని మరమ్మత్తు కూడా చేసారు.

# అమ్మాయి కలలు



అనగనగా ఒక ఊరిలో ఒక అమ్మాయి వుండేది. ఆ అమ్మాయి రోజూ ఆవు పాలు పితికి ఊరిలో అమ్మడానికి వెళ్ళేది. వచ్చిన డబ్బులతో రోజులు గడుపుకునేది. ఒక రోజు ఆవు మామూలుగా కన్నా కొంచం యెక్కువ పాలు ఇచ్చింది. అది చూసి అమ్మాయి చాల సంతోషించింది. రోజు తీసుకువెళ్ళే బిందె కన్నా పెద్ద బిందిలో పాలు నింపుకుని తలపైన పెట్టుకుని ఊరివైపు బయలుద్యారింది. దారిలో సంతోశంగా నడుచుకుంటూ యెన్నో ఊహలు అల్లటం మొదలెట్టింది. "ఈ రోజు ఇచ్చినట్టు రోజు ఆవు పాలు ఇస్తే నాకు రోజు యెక్కువ ఆదాయం వస్తుంది. ఆ వచ్చిన అధికపు ఆదాయం నేను ఖర్చు పెట్టకుండా ఒక మూటలో దాచేస్తాను. కొద్ది రోజులకి ఆ మూటలో చాలా డబ్బులు జమవుతాయి. అప్పుడు ఇంకో ఆవుని కొంటాను. అలా, అలా కొద్ది రోజులలో నా దెగ్గిర చాలా ఆవులు వుంటాయి. అవి చూసుకోటాని పాలేరాళ్ళను పెడతాను. నేను రోజూ ఇలా యెండలో ఊరికి వెళ్ళే అవసరం వుండదు. అప్పుడు నేను కూడ తెల్లగా అయిపోతాను. వెళ్ళి ఒక కొత్త పట్టు చీర కొనుక్కుంటాను. కొత్త పట్టు చీరలో నేను చాల అందంగా కనిపిస్తాను. చీరకు తగ్గట్టు సంతలో గాజులు, గొలుసు కూడ కొనుక్కుంటాను. ఊరిలో యెవరింట్లోనైనా పెళ్ళి ఐతే, ఆ పెళ్ళికి చక్కగా తలస్నానం చేసి, కొత్త పట్టు చీర కట్టుకుని, నగలు పెట్టుకుని, జడలో పూలు పెట్టుకుని వెళ్తాను. అక్కడ నేను ధగ ధగా మెరిసిపోతూ చాలా అందంగా కనిపించగానే నాకు చాలా సంబంధాలు చెబుతారు. కాని నాకు నచ్చిన సంబంధం వచ్చే దాక నేను యేది ఒప్పుకోను" నచ్చని సంబంధం ఒప్పుకోను అనుకుంటూ ఆ అమ్మయి గట్టిగా తల అడ్డంగా ఊపింది. తల మీద రోజు మోసేదానికన్నా యెక్కువ బరువు వుందన్న విషయం మరిచిపోయింది. ధడేలుమని బిందె తలనించి పడి ముక్కలయిపోయింది. పాలన్నీ నేలపాల య్యాయి. ఆ పాలూ అమ్మలేదూ, యెక్కువ డబ్బులూ సంపాదించలేదు, ఆవులూ కొన లేదూ, పాలెరాళ్ళనీ పెట్టుకోలేదు, పట్టు చీరా కొనలేదు, గాజులూ కొనలేదు -- ఊహించి నవన్ని ఊహలలోనే వుండి పోయాయి. పగటి కలలు కనే బదులు చేస్తున్న పని శ్రద్ధగా చేస్తే బాగుండేదని బాధ పడుతూ ఆ అమ్మాయి తిరిగి ఇంటివైపుకు వెళ్ళి పోయింది.

# సింహాము-ఎలుక



అనగనగా ఒక అడవిలో ఒక సింహము వుండేది. ఒక మధ్యానము ఆ సింహము కునుకు తీస్తూ వుండగా ఒక ఎలుక ఆ సింహము పంజా దెగ్గిర నుంచి వెళ్ళింది. కిసకిసా పరిగెడుతున్న ఎలుకని సింహము పట్టుకుంది. అల్పహారముగా బాగానే వుంటుం దన్న ఉద్దేశంతో ఆ ఎలుకను నోట్లో పెట్టుకో బోయింది. సింహము ఉద్దేశం గ్రహించిన ఎలుక వెంటనే -- "ఓ రాజన్, నన్ను వదిలేయి. నా చిన్న శరీరంతో నీకు ఎలాగా ఆకలి తీరదు. నాన్ను వదిలేస్తే యే రోజైనా నీకు పనికివస్తాను!" అని ప్రాధేయ పడింది. "నువ్వు నాకు యెమి పనికివస్తావులే కాని, క్షేమంగా వెళ్ళు." అని ఆ సింహము నవ్వుతూ ఎలుకను వదిలేసింది. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకు సింహము అడవిలో వేటాడుతుంటే ఒక వేటగాడి వలలో చిక్కుకుంది. ఎంత బాధతో మెలికలు తిరిగినా వలనుంచి బయటపడలేక పోయింది. చివరికి కోపంతో, నిస్సహాయతతో గట్టిగా అడవి మొత్తం వినిపించేలా గర్జించింది. జంతువులన్ని దడుచుకుని దాక్కున్నాయి. కొద్ది సేపటికి చిన్నగా, బింకంగా ఒక చెట్టువెనుకనుంచి ఎలుక కనిపించింది. సింహం పరిస్తిథి చూసి వెంటనే ఎలుక తన దంతాలతో ఆ వలను చిన్న చిన్నగా కొరికి తీసేసింది. చాలా సేపు కష్ట పడింది. చివరికి వలలో పెద్ద చిల్లు తయ్యార య్యింది. సింహం వలలోంచి బయట పడింది. ఎలుక వైపు కృతజ్ఞతతో తిరిగి ధన్య వాదాలు తెలుపాలనుకునే సమయానికి ఎలుక పారి పోయింది. "చిన్న ఎలుక నాకు యెమి పనికివ స్తుంది అనుకున్నాను–ఈ రోజు నా ప్రాణాలు కాపాడింది. నేను యే జంతువునీ తక్కువగా అంచనా వేయకోడదు!" అనుకుని తన దారిని వెళ్ళింది.

# కాకి దాహం



అనగనగా ఒక అడవిలో ఒక కాకికి చాలా దాహం వేసింది. ఆ రోజు బాగ యెండగా వుంది, ఆ వేడికి కాకి గొంతు పూర్తిగా యెండిప్పోయింది. యెగిరే ఓపిక అయిపోయి, నీరసంగా నీళ్ళ కోసం వెతికింది. చాలా సేపు వెతికాక ఒక కుండలో నీళ్ళు కనిపించాయి. ఆశగా ఆ కుండలో కాకిముక్కు పెట్టింది. కాని నీళ్ళు బాగ అడుక్కి వుండడంతో కాకిముక్కుకు అంద లేదు. కాని తెలివైన కాకి ఒటమి ఒప్పుకోలేదు. చుట్టుపక్కలు పడున్న రాళ్ళను తీసుకుని వచ్చి ఆ కుండ లో పడేసింది. కుండ లోకి రాళ్ళు ముణిగిపోయి, నీళ్ళు పైకి తేలాయి. కాకి దాహం తీరే దాకా నీళ్ళు తాగి ఆనందంగా యెగిరిపోయింది. నిజమే, మనసు వుంటే మార్గం వుంటుంది. ఈ కథ నేను మా అమ్మాయి మేఘా కి చెప్పాను. అప్పుడు మేఘా నాతో అంది: "పాత కాలం కాకి కనుక కష్టపడి గులకరాళ్ళు వెతికి కుండలో వెశింది. అదే ఈ రోజులలో కాకి అయితే, ఒక ర్తీఘ్హ వెతికి తాగేది". ఈ మాట విని నాకు చాల ఆశ్చర్యం అనిపించింది. ఈ కథ వెయ్యి సార్లు విన్నా ఈ మాట నాకు తట్టలేదు. నిజమే ఈ రోజుల పిల్లలు చాలా smart!

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం..

### బావిలో పడిన పికప్ వ్యాన్, 8 మంది మృతి! ముమ్మరంగా సహాయక చర్యలు



**మహారాష్ట్ర : జూన్ 14** మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని తండుల్వాడి వద్ద ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ భారీ బావిలో పికప్ వ్యాన్ అదుపు తప్పి పడిపోవడంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు ఈ దిగ్భ్రాంతికర ఘటనలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. అలాగే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.ముమ్మరంగా సహాయక చర్యలుప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది. ఉన్నతాధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో పికప్ వ్యాన్‌లో మొత్తం 14 మంది ప్రయాణిస్తున్నట్లు ప్రాథమిక నివేదికల ద్వారా తెలుస్తోందని మంత్రి జయకుమార్ గోరే వెల్లడించారు. ఈ ఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని సోలాపూర్ ఎంపీ ప్రణతి షిండే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్రంగా విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని ఆమె డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇంటర్వెల్ అయిపోయింది:కేటీఆర్



**హైదరాబాద్ : జూన్ 14,** సినిమా రిజల్ట్ ట్రైలర్ చూసి హిట్టా..ఫట్టా అన్నది చెప్పారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇంటర్ వెల్ కూడా అయిపోయిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.ఖైరతాబాద్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫస్టాఫ్ డిజాస్టర్ అని హైదరాబాద్ లో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. కట్టిన ఇళ్లను కూడా కూల్చేశారని అన్నారు. సొంత పార్టీ వాళ్లనే రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ అవినీతిపై మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీకి రిపోర్ట్ ఇచ్చారని చెప్పారు. అందుకే పగబట్టి మీనాక్షిపై దొంగ కేసు పెట్టించారన్నారు. మీనాక్షి నటరాజన్ మధ్య ప్రదేశ్ లో నామినేషన్ వేస్తే, బీజేపీ వాళ్లకు కేసు విషయం చెప్పారని ఆరోపించారు.ఆమెను రాజ్యసభకు వెళ్లకుండా రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆ హామీని కూడా అమలు చేయకుండా యువతను మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రూ.5కే భోజనం పేరుతో పథకాన్ని తీసుకువచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత దాని పేరు ఇందిరమ్మగా మార్చారని విమర్శించారు.

# సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు:

### అసలైన ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోంది: మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్ జూన్ 14 :** బొగ్గు నిల్వలు మాయమైనట్లుగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో శ్రీరాంపూర్ ఓసీపీ వద్ద సింగరేణి అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఈరోజు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. సింగరేణి కార్మికుడి శ్రమ, చెమటని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణిపై చేస్తున్న ఆరోపణలతో తన మనసు కలచి వేసిందని.. అందుకే అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశామని వివరించారు. మీ రాజకీయాల కోసం, స్వార్థం కోసం తెలంగాణ భవిష్యత్తు అయిన సింగరేణిని అపహాస్యం చేయొద్దని హితవు పలికారు. బొగ్గును వెలికి తీసిన తర్వాత గ్రేడ్‌ల వారీగా స్టాక్ పెడతామని వివరించారు. నిల్వలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని వివరించారు. బొగ్గు తరలించే వాహనాలకు జీపీఎస్ సైతం ఉంటుందని స్పష్టం చేశారు. విజిలెన్స్ మానిటరింగ్ కూడా ఉంటుందని చెప్పుకొచ్చారు. కిలో బొగ్గు బయటకు వెళ్లే అవకాశం లేదని తేల్చిచెప్పారు.

# టాపర్ విద్యార్థినికి సర్పంచ్ చేయూత..

### సభలోనే రూ.10 వేల ఆర్థిక సాయం




**కారేపల్లి :జూన్ 14 :** కారేపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇన్‌ఫాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రతిభకు సన్మానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గాదెపాడు గ్రామానికి చెందిన విద్యార్థిని మమత తన కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి వివరించగా సర్పంచ్ భావోద్వేగానికి గురయ్యారు. తన చిన్ననాటి పేదరికాన్ని గుర్తు చేసుకున్న ఆయన, విద్యార్థిని చదువుకు అండగా నిలుస్తానని ప్రకటించారు. మమత తండ్రి శ్రీనివాస్ కోమట్లగూడెంకు చెందిన వారు. ఆమె పదో తరగతిలో 548 మార్కులు సాధించి మండల స్థాయిలో జడ్పీహెచ్ఎస్ టాపర్‌గా నిలిచింది.ఇటీవల రవీంద్ర భారతిలో నిర్వహించిన బీసీ వెల్ఫేర్ శాఖ కార్యక్రమంలో కూడా ఆమె సత్కారం అందుకుంది. విద్యార్థిని సాధించిన విజయాలను తెలుసుకున్న సర్పంచ్ మేదరి వీరప్ ప్రతాప్ సభలోనే రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి అందజేశారు. చదువుకు పేదరికం అడ్డుకాదు లక్ష్యసాధన కోసం విద్యార్థులు కష్టపడి చదవాలి' అని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రతిభావం తులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ సర్పంచ్ చేసిన సహాయం పై పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి, భూక్యాకర్ణ రీజనల్ కార్యదర్శి మూత్త బోయిన శ్రీనివాస్, దస్తగిరి, శ్రీనివాస్, డివిజన్ క్లబ్ సభ్యులు, వీరస్వామి భాస్కర్, ఉపాధ్యాయులు, మండలంలోని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బరువు తగ్గే ప్రక్రియలో చాలా మందికి కనిపించే సంకేతాలు ఇవే..

బరువు తగ్గడం చాలా మందికి ప్రధాన ఫిట్‌నెస్ లక్ష్యం. అయితే ఇది ఒక్కరోజులో జరిగే ప్రక్రియ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, క్రమమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని దీర్ఘకాలం పాటించడం ద్వారా మాత్రమే స్థిరమైన ఫలితాలు సాధ్యమవుతాయి. ముఖ్యంగా బరువు తగ్గే ప్రయాణాన్ని కొత్తగా ప్రారంభించినవారిలో కొన్ని ఊహించని శారీరక మార్పులు కనిపిస్తాయి. ఇవి చాలాసార్లు ఆందోళన కలిగించినా, వాస్తవానికి శరీరం సరైన దిశలో మార్పులకు లోనవుతోందనే సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయి.బరువు తగ్గే ప్రయత్నాలు ప్రారంభించిన కొద్ది రోజులకే కొందరికి పొట్ట ఉబ్బినట్లుగా లేదా శరీరం బరువుగా అనిపిస్తుంది. ఇది కొవ్వు పెరగడం వల్ల కాదు. వ్యాయామం ఎక్కువ చేయడం, పోషకాహారం తీసుకోవడం వల్ల కండరాల్లో గ్లైకోజెన్ నిల్వలు పెరుగుతాయి. గ్లైకోజెన్‌తోపాటు నీరు కూడా నిల్వ ఉండటంతో తాత్కాలికంగా శరీరం ఉబ్బినట్లుగా అనిపిస్తుంది.అధికమయ్యే ఆకలి..ఆహార పరిమితి పాటిస్తూ వ్యాయామం పెంచినప్పుడు సాధారణం కంటే ఎక్కువ ఆకలి వేయడం కూడా కనిపిస్తుంది. శరీరం ఎక్కువ శక్తిని వినియోగిస్తున్నందున అదనపు శక్తి అవసరమని సంకేతాలు పంపుతుంది. అందువల్ల ఆకలి పెరగడం ప్రయత్నాలు ఫలిస్తున్నాయని సూచించే ఒక సహజ ప్రతిస్పందనగా భావించవచ్చు. ప్రతిరోజూ బరువు కొలిచే అలవాటు ఉన్నవారు తూకంలో ఆకస్మిక మార్పులు గమనించవచ్చు. ఒకరోజు తగ్గిన బరువు మరుసటి రోజు పెరిగినట్లు కనిపిస్తుంది. అయితే ఇది నిజంగా కొవ్వు పెరగడం కాదు. నీటి నిల్వలు, ఉప్పు వినియోగం, హార్మోన్ల మార్పులు, ఒత్తిడి, నిద్ర వంటి అనేక అంశాలు తాత్కాలికంగా బరువును ప్రభావితం చేస్తాయి. కొంతకాలం తర్వాత వ్యాయామాలు ముందుకంటే సులభంగా అనిపించడం కూడా మంచి సంకేతమే. ఎక్కువ బరువులు ఎత్తగలగడం, ఎక్కువసేపు వ్యాయామం చేయగలగడం లేదా త్వరగా కోలుకోవడం వంటి మార్పులు కండరాలు బలపడుతున్నాయని సూచిస్తాయి. ఇది దీర్ఘకాలంలో శరీర ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.క్రమంగా తగ్గే నడుము చుట్టుకొలత..బరువు తగ్గే ప్రక్రియలో నడుము చుట్టుకొలత క్రమంగా తగ్గుతుంది. ఈ మార్పు రోజువారీగా కనిపించకపోయినా, కొన్ని వారాలు లేదా నెలల వ్యవధిలో పరిశీలిస్తే స్పష్టమైన పురోగతి కనిపిస్తుంది. తూకం సంఖ్యలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల చాలామంది ఈ ముఖ్యమైన మార్పును గుర్తించలేరు. బరువు తగ్గడంలో స్థిరత్వం అత్యంత కీలకం. ప్రతిరోజూ పరిపూర్ణంగా ఉండాల్సిన అవసరం లేదు. కానీ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించడం, ఆసక్తి లేకపోయినా లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగడం విజయానికి దారి తీస్తుంది. కొవ్వు శాతం తగ్గుతూ, ఆహార పరిమాణం తగ్గినప్పుడు కొందరికి సాధారణం కంటే ఎక్కువ చలిగా అనిపిస్తుంది. శరీరంలో ఇన్సులేషన్‌గా పనిచేసే కొవ్వు తగ్గడం, శక్తి వినియోగంలో మార్పులు రావడం వల్ల ఈ అనుభూతి కలుగుతుంది. ఇది కొంత అసౌకర్యంగా ఉన్నప్పటికీ, బరువు తగ్గే ప్రక్రియలో కనిపించే సహజ మార్పులలో ఒకటిగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# రక్తదానమే ----మహాదానం....గ్రామీణ యువకుడు దగడ్ సాయి..

**--బిబ్రా గ్రామ పల్లెటూరు యువకుడు దగడ్ సాయి గొప్ప సేవభావం 28సార్లు రక్త దానం...**
**-అత్యవసర సమయాల్లో ప్రాణ దాత గా సేవలు....**
**పిలిస్తే, సమాచారం అందిన క్షణంలో రక్త దానం చేసే యువకుడు దగడ్ సాయి...**



**కొమరంభీమ్ఆసిఫాబాద్ :జూన్ 14,** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మారుమూల ప్రాంతమైన దహెగాం మండలం పరిధిలోని బిబ్రా జీపీ పల్లెటూరి యువకుడు దగడ్ సాయి గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు దగడ్ సాయి,ఇప్పటి వరకుపల్లెటూరు నుండి పట్టణాలవ హైదరాబాద్ వరకు,28సార్లు రక్త దానం చేసి ఎంతో మందికి ప్రాణ దాత గా నిలిచారు. అత్యవసర పరిస్థితిల్లో ఎప్పుడు పిలిచినా, సమాచారం అందిన వెంటనే స్పందిస్తూ అత్యవసరమైన వారికి రక్తం అందించేందుకు ఏల్లప్పుడు అందుబాటులో ఉంటూ తన సేవా దృక్పథంతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తు, యువతతో రక్తదానం అవగాహన పెంచుతున్నారు, రక్తదానం --మహాదానం అనే సందేహన్ని ఆచరణలో చూపిస్తూ అనేక కుటుంబాల్లో ఆశా కిరణంగా మార్చారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 17వ బ్రహ్మోత్సవాలు...



**పార్వతిపురం మన్యం జిల్లా, సాలూరు,జూన్ 14,** పార్వతిపురం మన్యం జిల్లా, సాలూరు టౌన్ , శ్రీనివాస నగర్ లో వేంచేసియున్న భూనీలా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ చాంద్రమాన పరాభవ నామ సంవత్సరం జేష్ట శుద్ధ దశమి నుండి త్రయోదశి అనగా జూన్ 24 బుధవారం నుండి 27 శనివారం వరకు జరుగుతాయని, జూన్ 26 శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీవారి 17వ కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, స్వామివారి కి వాహన సేవ, తిరువీధి మహోత్సవం ఉంటుందని ఈ నాలుగు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని భక్తులు అధిక పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వంగపండు రాజేంద్రప్రసాద్ కోరారు. మరిన్ని వివరములకు 9490971991 , 728687 2436 నెంబర్లకు సంప్రదించగలరు. ఓం నమో శ్రీ వెంకటేశాయ నమః

# వ్యాయామం చేసే సమయంలో నీళ్లను తాగవచ్చా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?



వ్యాయామం చేస్తున్నప్పుడు శరీరం అధిక శక్తిని వినియోగిస్తుంది. ఈ ప్రక్రియలో శరీర ఉష్ణోగ్రత పెరగడంతో చెమట ద్వారా వేడిని బయటకు పంపించి శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. అయితే చెమటతోపాటు శరీరంలోని ద్రవాలు కూడా బయటకు వెళ్తాయి. అందుకే వ్యాయామ సమయంలో సరైన హైడ్రేషన్ చాలా ముఖ్యం. అయినప్పటికీ, వర్కౌట్ మధ్యలో నీరు తాగడం మంచిదేనా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. కొంతమంది వ్యాయామం చేస్తున్న సమయంలో నీరు తాగితే పొట్ట బరువుగా అనిపిస్తుందని లేదా పనితీరు తగ్గుతుందని భావిస్తారు. అందువల్ల వర్కౌట్ పూర్తయ్యే వరకు నీరు తాగకుండా ఉండేందుకు ప్రయత్నిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య నీరు తాగడంలో కాదు, ఒకేసారి ఎక్కువ మొత్తంలో వేగంగా తాగడంలో ఉంటుంది. ఒకేసారి అధికంగా నీరు తాగితే అసౌకర్యం కలుగుతుంది. కానీ వ్యాయామం మొత్తం సమయంలో కొద్దికొద్దిగా నీరు తాగడం ఉత్తమ పద్ధతిగా సూచిస్తున్నారు.హైడ్రేషన్ ఎందుకు అవసరం..వ్యాయామ సమయంలో హైడ్రేషన్ ఎందుకు అవసరమనే ప్రశ్నకు సమాధానం చాలా సులభం. శరీరం చెమట ద్వారా ద్రవాలను కోల్పోతుంది. ఆ ద్రవాలను తిరిగి భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. స్వల్ప స్థాయి డీహైడ్రేషన్ కూడా శారీరక పనితీరును ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల స్టామినా తగ్గడం, కండరాల శక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, కండరాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. డీహైడ్రేషన్ ప్రభావం కేవలం అలసటకే పరిమితం కాదు. ఇది పరోక్షంగా గాయాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. శరీరంలో తగినంత ద్రవాలు లేకపోతే కండరాలు త్వరగా అలసిపోతాయి. అలసిన కండరాలు కీళ్లకు సరైన మద్దతు ఇవ్వకపోవడంతో సమతుల్యత, సమన్వయం దెబ్బతింటాయి. ముఖ్యంగా వెయిట్ ట్రైనింగ్, పరుగులు లేదా అధిక తీవ్రత కలిగిన వ్యాయామాల సమయంలో ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కండరాలు, లిగమెంట్లు, కీళ్లపై అదనపు ఒత్తిడి పడుతుంది.ఈ లక్షణాలు కనిపిస్తే..వ్యాయామం సమయంలో డీహైడ్రేషన్‌కు గురవుతున్నారో లేదో కొన్ని సంకేతాల ద్వారా తెలుసుకోవచ్చు. అసాధారణ అలసట, తల తిరగడం, తలనొప్పి, కండరాల నొప్పులు లేదా తిమ్మిర్లు వంటి లక్షణాలు కనిపిస్తే శరీరానికి మరింత ద్రవాలు అవసరమని అర్థం చేసుకోవాలి. హైడ్రేషన్ కోసం ప్రస్తుతం మార్కెట్లో అయానైజ్డ్ వాటర్, ఆల్కలైన్ వాటర్, స్పోర్ట్స్ డ్రింక్స్ వంటి అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే సాధారణంగా వ్యాయామం వల్ల కోల్పోయిన ద్రవాలను భర్తీ చేయడానికి సాధారణ నీరే సరిపోతుంది. ఎక్కువసేపు వ్యాయామం చేసే వారు, అధికంగా చెమటలు పట్టే వారు లేదా ఎండలో వ్యాయామం చేసే వారు ఎలక్ట్రోలైట్స్ కలిగిన పానీయాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు. వ్యాయామ సమయంలో నీరు తాగడం సురక్షితమే కాకుండా శరీర పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఒకేసారి ఎక్కువగా కాకుండా తరచూ కొద్దికొద్దిగా నీరు తాగడం ద్వారా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచి అలసట, కండరాల సమస్యలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.

## కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన శుభ్‌మన్ గిల్.



భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ధర్మశాల వేదికగా జరిగిన ఉత్కంఠభరితమైన మొదటి వన్డే మ్యాచ్‌లో టీమిండియా జయకేతనం ఎగురవేసింది. వర్షం కారణంగా ఇరు జట్లకు చెరో 25 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్తాన్ జట్టును 194 పరుగులకే ఆల్‌అవుట్ చేయగా.. అనంతరం 195 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి, ఇంకా 13 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని విజయవంతంగా చేధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1–0 తో శుభారంభం చేసింది. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు. మొదటి ఓవర్లోనే రోహిత్ శర్మ చేతికి బంతి తగిలి గాయపడినా క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. అయితే దురదృష్టవశాత్తూ 6వ ఓవర్లో రోహిత్ శర్మ (16 బంతుల్లో 16 రన్స్) రనౌట్ అయ్యాడు. మొదటి వికెట్‌కు వీరిద్దరు 46 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. హిట్ మాన్ అవుట్ అయినా.. ఆ తర్వాత వచ్చిన వన్ డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 22 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 34 పరుగులు చేసి ఈశాన్ కిషన్ అవుట్ అవ్వగా.. ఆ తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (12) కూడా త్వరగానే పెవిలియన్ చేరాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం అఫ్గాన్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కేవలం 35 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అఫ్గాన్ కెప్టెనలుగో వికెట్‌కు అజేయ భాగస్వామ్యాన్ని నైతీయ రోహిత్ రికార్డు రాతల్లోకెక్కాడు. ప్రస్తుతం రోహిత్ వయస్సు 39 సంవత్సరాల 44 రోజులు. దీనితో అతను గత 37 ఏళ్లుగా భద్రంగా ఉన్న మోహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) రికార్డును బద్దలు కొట్టాడు. గాయం కారణంగా ఐపీఎల్‌లో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన రోహిత్.. ఈ మ్యాచ్ ద్వారా తన ఫిట్‌నెస్‌ను కూడా నిరూపించుకున్నాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్తాన్ జట్టుకు ప్రారంభంలోనే గట్టి షాక్‌లు తగిలాయి. కేవలం 27 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన దశలో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ ఒంటరి పోరాటం చేశాడు. కేవలం 48 బంతుల్లోనే వన్డేల్లో అఫ్గాన్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ నమోదు చేసిన గుర్బాజ్ (102 పరుగులు, 8 ఫోర్లు, 8 సిక్సర్లు) ఇన్నింగ్స్ సహాయంతో అఫ్గానిస్తాన్ 24.5 ఓవర్లలో 194 పరుగులకు ఆల్‌అవుట్ అయింది. భారత బౌలింగ్‌లో డెబ్యూ ఆటగాళ్లు హర్ష్ దూబే (3/47), గుర్నూర్ బ్రార్ (3/27) చెరో 3 వికెట్లు తీసి అఫ్గాన్‌ను భారీ స్కోరు చేయకుండా కట్టడి చేశారు. నితీష్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్‌లు చెరో 2 వికెట్లతో అద్భుతంగా రాణించారు. ఈ సమిష్టి ప్రదర్శనతో భారత్ ఘన విజయం సాధించి సిరీస్‌లో ముందంజ వేసింది.




## రోహిత్ శర్మ, గిల్.. తప్పు ఎవరిది? బాగా ఆడుతున్నాడు అనే టైమ్‌లో.

టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే వరల్డ్ కప్ 2027 టోర్నీ కచ్చితంగా ఆడాలని క్రికెట్ అభిమానులంతా కోరుకుంటున్నారు. వాళ్లకు కూడా ఆ టోర్నీ ఆడాలనే ఉంది. అందుకోసమే టీ20, టెస్టు ఫార్మాట్‌లకు కూడా రిటైర్మెంట్ ఇచ్చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితితో వన్డే వరల్డ్ కప్ ఆడాలనే ఆశలపై నీళ్లు పడేలానే కనిపిస్తున్నాయి. తాజాగా ఆఫ్ఘనిస్థాన్‌తో ప్రారంభమైన మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ బరిలోకి దిగడంపై క్రికెట్ అభిమానులు మస్తు హ్యాపీ అయ్యారు. తనకు బాగా అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో రోహిత్ దుమ్మురేపుతాడని సంబరపడ్డారు. కానీ, వారి సంతోషాన్ని ఆవిరి చేస్తూ రోహిత్ శర్మ రనౌట్ అయ్యాడు. 16 బంతులు ఎదుర్కొని 16 పరుగులు మాత్రమే చేసి దురదృష్టవశాత్తు రన్ అవుట్ అయ్యాడు. గిల్ వల్లే అవుట్ అయ్యాడని కొందరు, ఫీల్డర్ అడ్డొచ్చి గిల్ రాలేకపోయాడని మరికొందరు, రోహితే లేని పరుగు కోసం వచ్చి అవుట్ అయ్యడని ఇంకొందరు చెబుతున్నప్పటికీ.. రోహిత్ శర్మ తక్కువ స్కోర్‌కే అవుట్ కావడం మాత్రం ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. నిజానికి గిల్‌కు ఆఫ్ఘాన్ ప్లేయర్ అడ్డు రాకుండా ఉంటే.. రన్ కోసం గిల్ వెళ్లేవాడని చాలా మంది క్రికెట్ అభిమానులు అంటున్నారు. సో.. ఇక్కడ రోహిత్, గిల్.. ఇద్దరిది కూడా తప్పు కాదు. కాగా రోహిత్ 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో మంచి ఊపుమీద ఉన్నప్పుడు ఇలా రన్ అవుట్ అవ్వడం మాత్రం అందరినీ చాలా నిరాశకు గురి చేసింది. అయితే రోహిత్ శర్మ బ్యాడ్ లక్‌గా అవుట్ అయినప్పటికీ అక్కడుంది గంభీర్ అని కొంతమంది అభిమానులు అంటున్నారు. టీమ్‌కు కాస్త భారం అని అనిపించినా.. ఎంత పెద్ద ప్లేయర్‌నైనా ఇంటికి పంపే మొండిఘటం గంభీర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. పైగా రోహిత్ శర్మకు ఫిట్నెస్ సమస్యలు కూడా ఉన్నాయి. దీనికి తోడు ఇలా రన్స్ చేయకుండా ఉంటే.. వరల్డ్ కప్ కోసం రోహిత్‌ను కన్సిడర్ చేసే పరిస్థితి ఉండకపోవచ్చని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పైగా టీమ్‌లో ప్లేస్ కోసం యంగ్ ప్లేయర్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. వాళ్లు ఇరగదీస్తుంటే.. ఎంతకాలం అని సీనియర్లను పట్టుకొని వేలాడతారంటూ విమర్శలు కూడా మొదలయ్యే ప్రమాదం లేకపోలేదు. అసలే టీమ్‌లో స్టార్ కల్చర్‌ను లేకుండా చేయాలనే సంకల్పంతో ఉన్న గంభీర్.. చిన్న పాయింట్ దొరికినా చాలు.. తాను అనుకున్నది చేసేస్తాడు. మరి మిగిలిని రెండు వన్డేల్లోనైనా రోహిత్ శర్మ తన స్థాయికి తగ్గ ఇన్నింగ్స్ ఆడతాడని ఆశిద్దాం.

## సెంచరీతో భారత్‌కు చుక్కలు చూపించిన రహ్మానుల్లా గుర్బాజ్



భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ధర్మశాల వేదికగా జరుగుతున్న మొదటి వన్డే మ్యాచ్‌లో ఒక నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ప్రారంభంలోనే మ్యాచ్‌పై పట్టు సాధించే సువర్ణావకాశం లభించింది. కానీ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మలు తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం కారణంగా అఫ్గానిస్తాన్ ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ భారీ ఇన్నింగ్స్‌తో టీమిండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఒకవేళ ఆ సమయంలో భారత్ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఉంటే గుర్బాజ్ కేవలం 11 పరుగులకే పెవిలియన్ చేరేవాడు. 48 బంతుల్లోనే నయా హిస్టరీధర్మశాలలో కురిసిన భారీ వర్షం కారణంగా మ్యాచ్‌ను అంపైర్లు చెరో 25 ఓవర్లకు కుదించిన సంగతి తెలిసిందే. ఓవర్లు తక్కువగా ఉండటంతో గుర్బాజ్ మొదటి బంతి నుంచే జెట్ స్పీడ్‌తో బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలో అతను కేవలం 48 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకని సరికొత్త రికార్డు సృష్టించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో అఫ్గానిస్తాన్ తరఫున ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. అంతేకాకుండా అంతర్జాతీయ వన్డేల్లో భారత్‌పై 50 కంటే తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన రెండో బ్యాటర్‌గా గుర్బాజ్ నిలిచాడు. గతంలో 2005లో పాకిస్తాన్ మాజీ ఆటగాడు షాహిద్ అఫ్రిది 45 బంతుల్లో భారత్‌పై ఈ ఘనత సాధించగా.. మళ్లీ 21 ఏళ్ల తర్వాత గుర్బాజ్ ఆ రికార్డుకు సమీపంలోకి వచ్చాడు. భారత జట్టు చేసిన ఆ బిగ్గెస్ట్ బ్లండర్ ఏంటి? అసలు మ్యాటర్ ఏంటంటే.. అఫ్గానిస్తాన్ ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లో టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అద్భుతమైన బంతితో గుర్బాజ్‌ను పూర్తిగా బురిడీ కొట్టించాడు. ఆ బంతి నేరుగా వెళ్లి గుర్బాజ్ ఎడమ ప్యాడ్‌కు బలంగా తాకింది. భారత ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం గట్టిగా అప్పీల్ చేసినప్పటికీ, అంపైర్ మాత్రం నాటౌట్ అని ప్రకటించాడు. ఆ సమయంలో బంతి మొదట బ్యాట్‌కు తగిలి ప్యాడ్‌కు తగిలిందేమోనని కెప్టెన్ గిల్, రోహిత్ శర్మ గందరగోళానికి గురై రివ్యూ తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. అప్పుడు గుర్బాజ్ స్కోర్ కేవలం 11 పరుగులు మాత్రమే.

మేనేజ్‌మెంట్ఆ తర్వాత కొద్దిసేపటికి టీవీ స్క్రీన్‌లపై ఆ బంతికి సంబంధించిన రీప్లే, బాల్ ట్రాకింగ్‌ను ప్రదర్శించారు. అందులో బంతి బ్యాట్‌కు ఎక్కడా తగల్లేదని, నేరుగా వెళ్లి మిడిల్ స్టంప్ పైభాగాన్ని బలంగా తాకుతున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఒకవేళ భారత్ అక్కడ రివ్యూ తీసుకుని ఉంటే థర్డ్ అంపైర్ ఖచ్చితంగా అవుట్ ఇచ్చేవాడు. ఈ భారీ లైఫ్ లైన్‌ను రెండు చేతులా వాడుకున్న గుర్బాజ్.. మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించాడు.

## బంగారం ధర ప్రతిరోజూ ఎందుకు మారుతుంది..



బంగారం ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి. 10 గ్రాముల బంగారం ధర రూ. లక్షా 48 వేలకుపైగా ఉంది. బంగారం ధరను ఇంత ఎక్కువగా ఎవరు పెంచుతున్నారు? భారతదేశంలో బంగారం ధరను ఎవరు నిర్ణయిస్తారు? బంగారం ధరను నిర్ణయించే పద్ధతి ఏమిటి? దీని గురించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. బంగారం ధర కేవలం ఒక తయారీదారు, విక్రేత ద్వారా మాత్రమే నిర్ణయించరు. దాని వెనుక ఒక పెద్ద ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్ ఉంది. బ్యాంకులు, కమిటీలు, శక్తివంతమైన సంస్థలు, అధునాతన సాంకేతికతలు కలిసి బంగారం ధరను నిర్ణయిస్తాయి. మరి ఈ బంగారం ధరను నిర్ణయించే పద్ధతి ఏమిటి? దానిని ఎవరు నియంత్రిస్తారు? బంగారం ధరను ప్రభావితం చేసే అంశాలు: కరెన్సీ: డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గితే, భారతదేశంలో గ్రాము బంగారం ధర మరింత పెరుగుతుంది.

అంతర్జాతీయ కారకాలు: వీటిలో అస్థిరమైన విధానాలు, మందగిస్తున్న ప్రపంచ ఆర్థిక వృద్ధి, ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలపడటం వంటివి ఉన్నాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్: నేడు భారతదేశంలో గ్రాము బంగారం ధరను నిర్ణయించడంలో డిమాండ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. డిమాండ్ బలంగా లేకపోతే ధరలు తగ్గుతాయి. మరోవైపు, డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి. వడ్డీ రేట్లు: చాలా మందికి ఈ విషయం తెలియదు. కానీ భారతదేశంలో బంగారం ధరలను ప్రభావితం చేసే ప్రధాన కారకాల్లో వడ్డీ రేట్లు ఒకటి. అమెరికా వంటి ప్రధాన దేశాల్లో వడ్డీ రేట్లు పెరిగినప్పుడు, బంగారం ధరలు తగ్గుతాయి. అవి తగ్గినప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి. భారతదేశం బంగారాన్ని తవ్వదు. నిజానికి కర్ణాటకలోని కోలార్ వంటి ఒకప్పుడు బంగారు గనులుగా ఉన్న ప్రదేశాలు ఇప్పుడు మూసివేశారు. అందుకే భారతదేశం తన బంగారు అవసరాలన్నింటినీ తీర్చడానికి బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. భారతదేశానికి బంగారాన్ని దిగుమతి చేసేవారు చాలా మంది ఉన్నారు. వీరిలో కొన్ని అగ్రశ్రేణి ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, అనేక ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ప్రైవేట్ కంపెనీల జాబితా కూడా పెరిగింది. టోకు బంగారం ధరలకు అనుగుణంగా భారతదేశంలో బంగారం ధరను నిర్ణయించడంలో అంతిమంగా పాత్ర పోషించే కొన్ని ప్రధాన బంగారం దిగుమతిదారుల గురించి తెలుసుకుందాం. భారతదేశంలో బంగారం ధరలను ఎలా నిర్ణయిస్తారనేది బులియన్ అసోసియేషన్ వారి పనిలో ఒక భాగం. అన్నింటికన్నా ముందు, బంగారం ధర అంటే ఏమిటో అర్థం చేసుకోవడం ముఖ్యం. సాధారణంగా బంగారం ధరలను మూడు ప్రధాన మార్గాల్లో నిర్ణయిస్తారు. స్పాట్ ధర: బంగారు కడ్డీలు లేదా నాణేలు కొన్నప్పుడు సాధారణంగా ఈ ధర ఆధారంగానే బంగాన్ని కొంటాము. ఇది శుద్ధి చేయకముందు. ఒక నిర్దిష్ట బరువు బంగారానికి ఉండే సిద్ధాంతపరమైన ధర. ఇది మార్కెట్‌లోని సరఫరా, డిమాండ్, కరెన్సీ విలువను బట్టి ప్రతి క్షణం మారుతూ ఉంటుంది. మీరు బంగారం కొనే క్షణంలో మార్కెట్ ద్వారా నిర్ణయించే ధరనే స్పాట్ ధర అంటారు. ఎల్‌బీఎమ్ఏ బంగారం ధర: ఈ ధరను భారీ స్థాయి బంగారం లావాదేవీల కోసం ఉపయోగిస్తారు. ఇది స్పాట్ ధరలాగా నిమిష నిమిషానికి మారదు. ఇది ఒక సగటు ధర. ఈ ధరను లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ లేదా కామెక్స్ వంటి సంస్థలు, లండన్ కాలమానం ప్రకారం రోజుకు రెండుసార్లు, ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు ఎలక్ట్రానిక్ వేలం ద్వారా నిర్ణయిస్తాయి. ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధర: పేరు సూచించినట్లుగా ఇది భవిష్యత్తు కొనుగోళ్లకు సంబంధించిన ఒక స్థిరమైన ధర. ఒక కొనుగోలుదారు, సరఫరాదారు భవిష్యత్తులో ఒక నిర్దిష్ట తేదీన, ఒక నిర్దిష్ట ధరకు, ఒక నిర్దిష్ట బరువు గల బంగారాన్ని డెలివరీ చేయడానికి అంగీకరిస్తారు. భవిష్యత్తు ధరను ఈరోజే ఖరారు చేసుకోవడానికి ఇది ఒక మార్గం. బంగారం ధర మూడు విధాలుగా నిర్ణయిస్తారు.

## ఇంటర్నెట్ వాడే వారికి షాకింగ్ న్యూస్ పెరగనున్న ధరలు

ఇంటర్నెట్ వినియోగంపై పన్ను విధించడం గురించిన చర్చలు మరోసారి తీవ్రమయ్యాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఆదాయాన్ని పెంచుకోవడానికి అనేక దేశాల ప్రభుత్వాలు డిజిటల్ సేవలపై పన్ను విధించాలని యోచిస్తున్నాయి. ఇంటర్నెట్ లేదా డిజిటల్ సేవలపై అదనపు పన్నులు విధిస్తే, అది వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతుంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్‌లు మరింత ఖరీదైనవిగా మారవచ్చు. అంతేకాకుండా మొబైల్ డేటా, బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ధరలపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వాలు సాధారణ వినియోగదారులపై భారం పడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాయని, తరచుగా పన్నులను పెద్ద టెక్ కంపెనీలపైనే కేంద్రీకరిస్తాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల మొత్తం మీద ఇంటర్నెట్ మరింత ఖరీదైనదిగా మారుతుందా లేదా అనేది ప్రభుత్వ తుది విధానాలు, నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. అయితే భారతదేశంలో మొబైల్ డేటా వినియోగంపై కొత్త పన్ను విధించే ప్రతిపాదనపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన టెలికాం రంగ సమీక్షా సమావేశంలో ఈ కీలక అంశం చర్చకు వచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025లో దేశంలో




దాదాపు 29 బిలియన్ జీబీ డేటా వినియోగం జరిగిందని డేటా గణాంకాలు చెబుతున్నాయి. ఒకవేళ ప్రతి జీబీపై రూ.1 పన్ను విధించినట్లయితే ప్రభుత్వం దాదాపు రూ.న22,900 కోట్ల వేస్తున్నారు. ప్రస్తుతం మొబైల్ రీఛార్జిలపై 18% జీఎస్‌టీ అమలులో ఉంది. డేటా వినియోగంపై పన్ను విధిస్తే ఇది వినియోగదారులకు “రెట్టింపు దెబ్బ” అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పన్ను ప్రతిపాదన వెనుక రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి: ఒకటి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడం, మరొకటి యువత, పిల్లలలో పెరుగుతున్న స్క్రీన్ అడిక్షన్ సమస్యను నియంత్రించడం. అయితే, డేటా వినియోగంపై పన్ను విధించడం సాంకేతికంగా పెద్ద సవాలు అని, దీనిని అమలు చేయడం కష్టమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, స్టార్టప్‌లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్)కు సెప్టెంబర్ 30 నాటికి ఈ అంశంపై పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశాలు జారీ అయ్యాయి.

## పాన్ కార్డు ఉన్నవారికి కొత్త రూల్స్.

భారతదేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించేందుకు పాన్ కార్డు తప్పనిసరి. ఆర్థిక లావాదేవీలకు పాన్ కార్డు అందించాల్సి ఉంటుంది. ఇది లేకపోతే పెద్ద మొత్తంలో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించలేరు. అందుకే పాన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఉద్యోగంలో చేరాలన్నా, బ్యాంక్ అకౌంట్ తెరవాలన్నా, ఇక్ కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలన్నా, బ్యాంకులో రూ.లక్ష పైబడి డిపాజిట్ లేదా విత్ డ్రా చేయాలన్నా పాన్ అవసరం. ఇక పెద్ద మొత్తం ఖర్చు చేసి ఆస్తి కొనాలన్నా దీని అవసరం ఉంటుంది. ఇక స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలన్నా పాన్ కార్డు ఉపయోగపడుతుంది. ఈ లావాదావీలకు పాన్ తప్పనిసరిమీ పాన్ కార్డు ఆధారంగా ఐటీ శాఖ మీపై నిఘా ఉంచుతుంది. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ పాన్ నిబంధనల్లో మార్పులు చేసింది. కొన్ని లావాదేవీలకు దీనిని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.20 లక్షలపైబడి ఆస్తి



కొనుగోలు, అమ్మకాలకు పాన్ తప్పనిసరిగా అందించాలి. ఇక రూ.2 లక్షలకుపైబడి విలువైన ఆస్తులు లేదా సేవలను కొనుగోలు చేసేందుకు పాన్ తప్పనిసరి చేశారు. అలాగే రూ.లక్ష కంటే ఎక్కువ విలువైన షేర్ల అమ్మకం, కొనుగోలుకు పాన్ అందించాలి. అలాగే రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన కారు లేదా బైక్ కొనుగోలుకు పాన్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. ఇక డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేయడానికి కూడా అవసరం. పాన్ అందించకపోతే ఎలాంటి చర్యలు ఉంటాయి..? కొన్ని లావాదేవీలకు పాన్ అందించడం తప్పనిసరి. అయితే అందించనప్పుడు సదరు లావాదేవీలను ప్రాసెస్ చేయరు. పాన్ ఉపయోగించి లావాదేవీలు చేసినప్పుడు టీడీఎస్, టీసీఎస్, ఆర్థిక లావాదేవీల నివేదిక (రాఖీ), వార్షిక సమాచార నివేదిక (ఎఐఎస్) వంటి ప్లాట్‌ఫారమ్‌లలో నమోదు చేయవచ్చు. వ్యక్తి ప్రకటించిన ఆదాయానికి, వారి ప్రధాన ఆర్థిక లావాదేవీలకు మధ్య వ్యత్యాసం ఉంటే ఐటీ శాఖ నోటీసులు పంపి వివరణ కోరే అవకాశం ఉంటుంది. ఇక తప్పుడు పాన్ కార్డు వివరాలు లేదా నకిలీ పాన్ కార్డు అందిస్తే రూ.10 వేల జరిమానా విధిస్తారు. ఇక ఇన్‌కమ్ ట్యాక్ డిపార్ట్‌మెంట్ నుంచి అదనపు పరిశీలన వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఇక పన్ను క్రెడిట్‌లను పొందడంలో ఇబ్బందులు, రికార్డులలో వ్యత్యాసాలు వంటి ఇబ్బందులు రావొచ్చు. ఐటీ శాఖ డేటా అనలిటిక్స్



## తన చేతిపై టాటూ సీక్రెట్ రివీల్ చేసిన నటి ప్రగతి

ప్రముఖ నటి ప్రగతి తన టాటూ వెనుక ఉన్న ఆసక్తికరమైన, వ్యక్తిగత కథను వెల్లడించారు. సాధారణంగా సెలబ్రిటీలు ఫ్యాషన్ కోసం టాటూలు వేయించుకోవడం చూస్తుంటాం. కానీ, ప్రగతి చేతిపై ఉన్న టాటూ వెనుక ఒక ప్రత్యేకమైన, భావోద్వేగమైన కారణం ఉంది. చిన్నతనంలో వేయించిన వ్యాక్సినేషన్ కారణంగా ప్రగతి చేతిపై తీవ్రమైన సెప్టిక్ అయ్యింది. దీనివల్ల ఆమె చేతిపై ఒక పెద్ద కాలియ గాయం లాంటి మచ్చ ఏర్పడింది. ఈ మచ్చ ఆమెకు చాలా కాలం అసౌకర్యాన్ని కలిగించింది. మచ్చను చూసిన ప్రతి ఒక్కరూ "ఇక్కడ ఏమైంది? ఎలా అయ్యింది?" అని పదే పదే అడగడం వల్ల ఆమె మానసికంగా ఇబ్బంది పడ్డారు. ఇటువంటి ప్రశ్నలను తప్పించుకోవడానికి ఆమె తరచుగా జాకెట్‌లు ధరించాల్సి వచ్చేది. తన వ్యక్తిత్వాన్ని వదిలేసి, ఆ మచ్చ గురించే అందరూ అడగడం ఆమెను కలచివేసింది. ఈ అసౌకర్యాన్ని అధిగమించడానికి, ఆ మచ్చను శాశ్వతంగా కప్పిపుచ్చడానికి ప్రగతి టాటూ వేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. టాటూ వేయించుకున్న తర్వాత ఆమె జీవితంలో ఒక పెద్ద మార్పు వచ్చింది. ఎవరైతే గతంలో మచ్చ గురించి అడిగేవారో, వారే ఇప్పుడు "చాలా బాగుంది, ఇట్స్ సో కూల్, ఇట్స్ సో నైస్" అని ప్రశంసించడం ప్రారంభించారు. ఈ టాటూ ఇప్పుడు ప్రగతికి ఒక కొత్త గుర్తింపును ఇచ్చింది. తన జుట్టు తన ఐడెంటిటీ అయినట్టే, ఈ టాటూ కూడా తన మేజర్ ఐడెంటిటీలలో ఒకటిగా మారిందని ఆమె సంతోషంగా చెప్పారు. ఒక సాధారణ ఐడియా తన జీవితాన్ని, ఇతరుల అభిప్రాయాన్ని ఏ విధంగా మార్చివేసిందో ప్రగతి ఈ సందర్భంగా వివరించారు.ఇక ఫిట్‌నెస్ అంటే త గురించి అడిగేవారో, వారే ఇప్పుడు "చాలా బాగుంది, ఇట్స్ సో కూల్, ఇట్స్ సో నైస్" అని ప్రశంసించడం ప్రారంభించారు. ఈ టాటూ ఇప్పుడు ప్రగతికి ఒక కొత్త గుర్తింపును ఇచ్చింది. తన జుట్టునకు ఎంతో ఇష్టమని ప్రగతి వెల్లడించారు. తాను చాలా పెద్ద ఫుడ్డీనని, బాగా తింటానని ఒప్పుకున్నారు. అయితే, ఇంత తిన్నా బరువు పెరగకుండా ఎలా ఉండగలుగుతున్నారనే ప్రశ్నకు సమాధానంగా, జీవితంలో అన్నింటికీ సమతుల్యత అవసరమని ప్రగతి వివరించారు. కేవలం తినకుండా ఉండటం, కడుపు మాడ్చుకోవడం సరైన పద్ధతి కాదని ఆమె అన్నారు. తిండిని ఆస్వాదిస్తూనే, దానికి తగిన శారీరక శ్రమ చేయడం, వ్యాయామం చేయడం ప్రధానమని ఆమె సూచించారు. తిండి తినకుండా, కడుపు మాడ్చుకుని వ్యాయామం చేస్తే అనారోగ్యంగా కనిపిస్తారని ప్రగతి అభిప్రాయపడ్డారు. జీవితాన్ని ఆనందంగా గడపడానికి, చక్కగా వండుకుని తినడం, ఎంజాయ్ చేయడం, అలాగే వ్యాయామం చేయడం -- ఇవన్నీ ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ మధ్యకాలంలో మదర్ క్యారెక్టర్స్ వేసేవారు కూడా హీరోయిన్లతో పోటీ పడాల్సిన అవసరం లేదని, కానీ వారి పాత్రలకు కాంప్లిమెంట్ అవ్వాలని ప్రగతి పేర్కొన్నారు.

## ఇటు హీరోయిన్‌గా అటు లాయర్‌గా

సినీ పరిశ్రమలో చాలా మంది హీరోయిన్స్ వేరే ఫీల్డ్స్?లో చదువుకుని అనుకోకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినవారే. కొందరు డాక్టర్.. మరికొందరు లాయర్.. ఇంకొందరూ ఇంజనీరింగ్ చదువుతూనే ఫ్యాషన్ పై ఆసక్తితో ఇండస్ట్రీలోకి వస్తారు. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు తాము కోరుకున్న కలలవైపు అడుగులు వేస్తుంటారు. ఉదాహరణకు తెలుగులో సాయి పల్లవి, శ్రీలీల వంటి హీరోయిన్స్ ఓవైపు ఎంబీబీఎస్ చదువుతూనే మరోవైపు హీరోయిన్లుగా రాణించారు.ఇక ఇప్పుడు ఓ హీరోయిన్ కూడా అటు లాయర్ గా ఉన్నత చదువులు చదువుతూ ఇటు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటుంది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అనుకుంటున్నారా ?.. తనే మాళవిక శర్మ. మాళవిక శర్మ.. ముంబైకి చెందిన ఈ బ్యూటీ బ్యాచిలర్స్ లా చదువుతున్న సమయంలోనే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇక వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ముందుగా కొన్ని యాడ్స్ చేసింది.ఇక ఇప్పుడు ఓ హీరోయిన్ కూడా అటు లాయర్ గా ఉన్నత చదువులు చదువుతూ ఇటు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటుంది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అనుకుంటున్నారా ?.. తనే మాళవిక శర్మ. మాళవిక శర్మ.. ముంబైకి చెందిన ఈ బ్యూటీ బ్యాచిలర్స్ లా చదువుతున్న సమయం లోనే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇక వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ముందుగా కొన్ని యాడ్స్ చేసింది.ముంబైలోని రిజ్వి లా కాలేజీలో చదివిన మాళవిక.. క్రిమినాలజీ స్పెషలైజేషన్ బ్రాంచ్ లో లా చేసింది. లా చేస్తున్న సమయంలోనే మాస్ మాహరాజా రవితేజ సరసన నేల టికెట్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఇక ఈసినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత రెడ్, కాఫీ విత్ కాదల్ సినిమాల్లో మెరిసింది. అయితే ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు రాలేదు.ముంబైలోని రిజ్వి లా కాలేజీలో చదివిన మాళవిక.. క్రిమినాలజీ స్పెషలైజేషన్ బ్రాంచ్ లో లా చేసింది. లా చేస్తున్న సమయంలోనే మాస్ మాహరాజా రవితేజ సరసన నేల టికెట్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఇక ఈసినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత రెడ్, కాఫీ విత్ కాదల్ సినిమాల్లో మెరిసింది. అయితే ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు రాలేదు.కానీ ఇప్పుడిప్పుడే సౌత్ ఇండస్ట్రీలో ఈ బ్యూటీకి అవకాశాలు వస్తున్నాయి. ఇటీవలే గోపిచంద్ సరసన భీమా సినిమాలో కనిపించింది. ప్రస్తుతం సుధీర్ బాబు సరసన హారోంహర సినిమాలో నటిస్తుంది.ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు లాయర్ గా ఉన్నత చదువులు చదివి లాయర్ అయ్యింది.






## లారెన్స్ కాంచన 4లో స్టార్ హీరోయిన్.?

ఇంత అందమైన దెయ్యమా..! హారర్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో హారర్ నేపథ్యంలో విడుదలైన సినిమాలన్నీ దాదాపు సూపర్ హిట్స్ గా నిలిచాయి. ఇక రాఘవ లారెన్స్ తెరకెక్కించిన కాంచన సినిమా అయితే ప్రేక్షకులను విపరీతంగా భయపెట్టింది. అప్పటివరకు వచ్చిన హారర్ సినిమాలను బీట్ చేస్తూ లారెన్స్ తెరకెక్కించిన కాంచన సిరీస్ మంచి విజయాలను అందుకున్నాయి. మొదటిగా ముని సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు లారెన్స్.. తమిళ్ లో తెరకెక్కిన ఈ సినిమా తెలుగులోనూ విడుదలై హిట్ అయ్యింది. ఆతర్వాత వచ్చిన ముని 2: కాంచన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు లారెన్స్. ఆతర్వాత వచ్చిన ముని 3: గంగ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూడు సినిమాలకు దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ నటించి మెప్పించారు రాఘవ లారెన్స్.ప్రస్తుతం లారెన్స్ ముని 4: కాంచన 4తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పనులు శరవేంగా జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాలో నటించిన హీరోయిన్ గురించి గత కొంతంకాలంగా సోషల్ మీడియాలో వార్తలు తెగ వినిపిస్తున్నాయి. స్టార్ హీరోయిన్ కాంచన 4 సినిమాలో దెయ్యంగా కనిపించనుందని టాక్ వినిపించింది. అలాగే హీరోయిన్ పూజా హెగ్డే కాంచన 4 సినిమాలో దెయ్యంగా నటిస్తుందని జోరుగా ప్రచారం జరిగింది.కానీ ఇప్పుడు మరో హీరోయిన్ పేరు తెర పైకి వచ్చింది. ఆమె ఎవరో కాదు క్రేజీ స్టార్ నయనతార. ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న నయనతార కాంచన 4లో నటించనుందని తెలుస్తుంది. ఇటీవలే చిత్రయూనిట్ ఆమెను

## జ్యోతికతో ప్రేమలో పడడానికి కారణం ఆ సినిమానే.



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తమిళంతోపాటు తెలుగులోనూ విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నాడు. గతంలో సూర్య ఓ తన అభిమానులకు తమ వ్యక్తిగత జీవితం, ప్రేమ ప్రయాణం, కుటుంబ విశేషాల గురించి పంచుకున్న విషయాలు ఇప్పుడు మరోసారి వైరలవుతున్నాయి.. ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఈ ఇంటర్వ్యూలో సూర్య, జ్యోతికల అద్భుతమైన ప్రేమకథ, వారి కూతురు దియా గురించి చెప్పిన విషయాలు ఎంతో ఆకట్టుకున్నాయి. జ్యోతికతో తన తొలి పరిచయం 1999లో పూవెల్లం కెట్టుపార్ చిత్రం సెట్‌లో జరిగిందని సూర్య వెల్లడించారు. ఇది జ్యోతికకు మొదటి తమిళ చిత్రం కాగా, సూర్యకు నాల్గవది. దర్శకుడు వసంత్ వారిని ఒకరికొకరు పరిచయం చేశారని, వారి మొదటి షాట్ కూడా ఎంతో ప్రత్యేకమైనదని సూర్య గుర్తుచేసుకున్నారు. ఆ షాట్‌లో వారు చేతులు పట్టుకొని మార్చ్ పాస్ట్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజు చేతులు కలిసిన వారిద్దరు, ఇప్పుడు జీవితాంతం తోడుగా ఉన్నారని సంతోషంగా చెప్పారు. తమ జీవితాల్లో వసంత్ పాత్రకు ఎప్పటికీ కృతజ్ఞులమని, ఆయనే తమను కలిపారని సూర్య పేర్కొన్నారు.ప్రేమ ఎలా వికసించింది..వారి మధ్య ప్రేమ ఎలా మొదలైందని అడిగినప్పుడు, అది ఒక ప్రక్రియ అని, తాము ఎప్పుడు ప్రేమలో పడ్డామో ఖచ్చితంగా తెలియదని సూర్య అన్నారు. తమ మొదటి రెండు చిత్రాలలో తాము ఎక్కువగా మాట్లాడుకోలేదని, అప్పట్లో జ్యోతిక తనకంటే పెద్ద నటి అని, ఆమె చాలా విజయవంతమైందని సూర్య అన్నారు. ఆ తర్వాత రెండు, మూడు సంవత్సరాల గ్యాప్ వచ్చిందని, ఆ తర్వాత కాక కాక చిత్రం కోసం మళ్లీ కలిశామని చెప్పారు. ఈ చిత్ర సమయంలోనే వారి మధ్య స్నేహం మరింత బలపడి ప్రేమగా మారిందని సూర్య తెలిపారు. తాను జ్యోతికకు పెద్ద అభిమానినని, వారి బంధం స్నేహం నుండి ప్రేమగా మారి, ఇప్పుడు జీవితాంతం కలిసి ఉన్నామని వివరించారు.సంవత్సరాలుగా యూట్యూబ్?ను షేక్ చేస్తున్న లవ్ సాంగ్.. అమ్మాయిలు పిచ్చెక్కిపోయారువివాహం తర్వాత వారి బంధంలో వచ్చిన మార్పుల గురించి మాట్లాడుతూ, జ్యోతికలో ఎటువంటి మార్పు లేదని, తాను మాత్రం చాలా మారిపోయానని సూర్య పేర్కొన్నారు. తాను గతంలో చాలా నిశ్శబ్దంగా, సంయమనంతో ఉండేవాడినని, ఇప్పుడు చాలా బిజీ అయ్యానని, కుటుంబంతో గడపడానికి సమయం లేదని జ్యోతిక తరచుగా చెబుతుందని అన్నారు. ఈ విషయాన్ని మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నానని చెప్పారు. జ్యోతిక అద్భుతమైన భార్య, తల్లి అని, తమ కూతురు దియాను 24 గంటలు చూసుకుంటుందని సూర్య ప్రశంసించారు. తమ కూతురు దియా పేరు ఎలా వచ్చిందో కూడా సూర్య పంచుకున్నారు. వారు ఒక చిన్న, అర్థవంతమైన పేరును కోరుకున్నారని

## ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com